పెన్ పవర్

తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 96 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ సోమవారం 16 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 96 PAGES : 12 EDITOR : G. A. RAO (ANAND GANTYADA) PUBLISHED : HYDERABAD MON 16 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

ఏఐ నాయకత్వానికి అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయి

- ఏఐలో భారత్ పూర్తిస్థాయి లీడర్‌గా ఎదుగుతుందన్న శామ్ ఆల్ట్‌మన్
- చాట్‌జీపీటీకి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ భారత్
- భారత్‌లో వారానికి 10 కోట్ల యాక్టివ్ యూజర్లు ఉంటున్నారని వెల్లడి
- భారత్‌లో కార్యకలాపాలను మరింత విస్తరిస్తామని ప్రకటన
- ప్రభుత్వంతో కొత్త భాగస్వామ్యాలు కుదుర్చుకునే సూచనలు

మిగతా2లో

బంగ్లాదేశ్‌లో ఎన్నికలు పూర్తి... మహ్మద్ యూనస్ పరిస్థితేంటి?

- 2024లో కూలిపోయిన 2024లో షేక్ హసీనా ప్రభుత్వం
- తాత్కాలిక పాలకుడిగా కొనసాగిన మహ్మద్ యూనస్
- బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం కొత్త ప్రభుత్వ ఏర్పాటు.. ప్రధానిగా తారిక్ రహ్మన్
- ముహమ్మద్ యూనస్‌కు రాష్ట్రపతి పదవి దక్కవచ్చంటూ ఊహాగానాలు
- రాజకీయ పదవులపై తనకు ఆసక్తి లేదని స్పష్టం చేసిన యూనస్

మిగతా2లో

మా డబ్బు, గిఫ్ట్‌లు మాకివ్వండి:

ఇంటింటికి వెళ్లి అడుగుతున్న ఓడిపోయిన అభ్యర్థులు

- ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు బహుమతులు ఇచ్చిన అభ్యర్థులు
- మూడుచింతలపల్లి, మంచిర్యాల, భువనగిరిలో బహుమతులు వెనక్కి అడుగుతున్న అభ్యర్థులు
- ఇంటింటికి తిరిగి వసూలు చేసే ప్రయత్నం

మిగతా2లో

మేయర్ పీఠం ఎవరిది?

కరీంనగర్‌లో రసవత్తరంగా మారిన రాజకీయం

- కరీంనగర్ కార్పొరేషన్‌లో రసవత్తరంగా మారిన మేయర్ ఎన్నిక
- కాంగ్రెస్ పార్టీలో చేరిన ఐదుగురు స్వతంత్ర, ఇతర పార్టీల కార్పొరేటర్లు
- కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన ఎంఐఎం, మరో స్వతంత్ర కార్పొరేటర్
- అతిపెద్ద పార్టీగా బీజేపీ.. మేయర్ పీఠానికి అవసరమైన బలానికి దూరం
- మంత్రుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కొత్త కార్పొరేటర్లు

హైదరాబాద్ పెన్ పవర్:కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పలువురు స్వతంత్ర, ఇతర పార్టీల కార్పొరేటర్లు కాంగ్రెస్‌కు మద్దతు పలకడంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన

- మిగతా 2లో...

రాష్ట్రంలోని అన్ని తండాలకు బీటీ రోడ్లు, సోలార్ పవర్

- ప్రజా తీర్పును అవమానించొద్దు
- 10 ఏండ్లు కూసోని తినోళ్లకు ప్రజలు గుణపాఠం చెప్పింద్రు
- మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం ఫలితాలు మాకే అనుకూలం
- గెలిస్తే ఉప్పొంగను.. ఓడిపోతే కుంగిపోను
- దళితుడిని అధ్యక్షా అని పిలిచేలా చేశా
- మేము సేవకులమే..పాలకులం కాదని ఎప్పుడో చెప్పిన
- రాష్ట్రంలోని అన్ని తండాలకు బీటీ రోడ్లు, సోలార్ పవర్ : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ పెన్ పవర్:ప్రజాతీర్పును అవమానించేలా ఎవరూ మాట్లాడొద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి కేసీఆర్ తప్పాడని..‘ కానీ తాము అలా చేయలేదన్నారు. దళితుడిని స్పీకర్చేసి అధ్యక్షా అనే పిలిచేలా చేశామన్నారు. తాము ప్రజా సేవకులం మాత్రమేనని, పాలకులం కాదని ఎప్పుడో చెప్పానని గుర్తు చేశారు. గెలిస్తే ఉప్పొంగి పోవడం.. ఓడిపోతే కుంగిపోవడం తనకు తెలియద న్నారు. రా ష్ట్రంలోని అన్ని తండాలకు బీటీ రోడ్లు, సోలార్ పవర్, స్కూళ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. చదువు, సంక్షేమానికి అన్ని

- మిగతా 2లో...

హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం

- కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తున్నారంటూ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
- 34 మున్సిపాలిటీల్లో అధికారం కోసం కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోందంటూ విమర్శలు
- కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తూ, ప్రలోభాలకు గురిచేస్తోందని కేటీఆర్ ఆరోపణ
- సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసమే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్ని చేజిక్కించు కునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర

- మిగతా 2లో...

బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్‌పీ
- నూతన ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ భారత విదేశాంగ శాఖ ప్రకటన
- ఫిబ్రవరి 17న ఢాకాలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం
- దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు పురుష ప్రధాని రాక

పెన్ పవర్ డెస్క్:బంగ్లాదేశ్‌లో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రభుత్వం తరఫున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 17న రాజధాని ఢాకాలో జరగనున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల జరిగిన బంగ్లాదేశ్ పార్లమెంటరీ ఎన్నికల్లో తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని

మిగతా2లో

తెలుగు రాష్ట్రాల్లో శివ నామస్మరణతో

హోరెత్తుతున్న శైవ క్షేత్రాలు

మహాశివరాత్రి

భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు

తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవక్షేత్రాలు ‘ఓం నమః శివాయ‘ నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఆదివారం (ఫిబ్రవరి 15) తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, వేములవాడ, కాళేశ్వరం, కోటిపల్లి సహా అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరించిన భక్తులు,

- మిగతా 2లో...



రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు

- యూఎస్, ఈయూ వాణిజ్య ఒప్పందాలపై కాంగ్రెస్ ఆరోపణలు
- ఖండించిన అమిత్ షా
- రైతు, పాడి, మత్స్య రంగాలకు పూర్తి రక్షణ కల్పించామని వెల్లడి
- యూపీఏ, ఎన్డీయే వ్యవసాయ బడ్జెట్లను పోల్చిన హోంమంత్రి
- విషయంపై చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్

పెన్ పవర్ డెస్క్:అమెరికా, యూరోపియన్ యూనియన్‌లతో భారత్ ఇటీవల కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. రైతుల విషయంలో కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఒప్పందంలోనూ వ్యవసాయం, పాడి, మత్స్య రంగాల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గాంధీనగర్‌లో దేశంలోనే తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను

- మిగతా 2లో...

అమెరికాతో ట్రేడ్ డీల్:

ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ 5 ప్రశ్నలు

- అమెరికా వాణిజ్య ఒప్పందంపై మోదీ సర్కార్‌పై రాహుల్ దాడి
- ప్రధాని మోదీకి 5 సూటి ప్రశ్నలు సంధించిన రాహుల్
- ఈ ఒప్పందం రైతులకు ద్రోహం చేయడమేనని ఆరోపణ
- జీఎం పంటలు, సోయా, పాల రంగాలపై ప్రభావంపై ఆందోళన
- భారత వ్యవసాయంపై అమెరికా పట్టు సాధిస్తుందని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, మోదీ ప్రభుత్వంపై తన దాడిని మరింత తీవ్రతరం చేశారు. ఈ ఒప్పందం భారత రైతులకు చేసిన ద్రోహమని ఆరోపిస్తూ,

- మిగతా 2లో...

హరహర మహాదేవ

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో పుత్రశ్ నెలకొంది. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న, కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి, కొమురవెల్లి మల్లన్న, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి, జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి దర్శనానికి తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూ కట్టారు.

రాష్ట్రంలోని అన్ని తండాలకు బీటీ రోడ్లు, సోలార్ పవర్

విధాలా తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. బంజారాహిల్స్లో జరిగిన సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి మాట్లాడా రు. 'మరో 4 నెలల్లో 20 ఏండ్ల ప్రజా జీవితం పూర్తి కానుంది. ప్రతి ఎన్నికల్లో బంజారాలు అండగా నిలిచారు. భూముల గురించి, తా త్కాలిక సంక్షేమం గురించి ఆలోచించకూడ దు. బాగా చదువుకుంటే మీ భవిష్యత్ తరాలు బాగుపడతాయి. పెండ్లికి పిల్ల, పిలగాన్ని ఇవ్వాలంటే రోడ్డు ఉండాలి. తెలంగాణలో ఉన్న అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని స్పెషల్ సీఎస్ ను ఆదేశిస్తున్న. అచ్చంపేటని యోజకవర్గంలో సోలార్ పవర్ స్కీమ్ లాంచ్ చేసాము . 15 శాతం ఎస్సీ జనాభా ఉంటే 30 శాతం పదవులు ఇచ్చాము. నలుగురు మంత్రులు, స్పీకర్ ఉన్నారు 'అని అన్నారు. నేనే నే రాజు రాజు నేనే నేనే మంత్రి (నేనే సీఎం.. నేనేమున్సి పల్ మంత్రి మున్సిపల్ ఎన్నికలు కాబట్టి అలా అన్నాను) ఇది నా ఉద్దేశం. 10 ఏండ్ల తిన్న వాళ్లకు ప్రజలు గుణపాఠం చెప్పారు. గోర్లు, బర్లు ఇచ్చి అదే జీవితం గడపాలని బీఆర్ఎస్ నేతలు అనుకున్నారు. ఇప్పటికి ప్రజా తీర్పును ఒప్పుకోట్లేదు. మున్సిపల్ ఎన్నికలు ముందు ఓటు వేయాలని అడిగిన. 80 శాతం ఫలితాలు మా పార్టీకి అనుకూలంగా వచ్చాయి. వచ్చే 20 ఏండ్ల పేదలు కోసం పనిచేస్త' అని సీఎం రేవంత్రెడ్డి అన్నారు.

ఎడిటర్ వ్యూ

జగన్ డెసిషన్ బూమరాంగ్ అవుతోందా ?

ఏపీ మాజీ సీఎం వైసీపీ అధినేత జగన్ ఒక నిర్ణయం తీసుకున్నారు అంటే వెనక్కి వెళ్ళారు అని అంటారు. మరి ఆ సంగతి పక్కన పెడితే అసెంబ్లీకి జగన్ ఆయన ఎమ్మెల్యేలు హాజరయ్యే విషయంలో మాత్రం పట్టుదలగానే ఉన్నారని అంటున్నారు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వెళ్తామని వైసీపీ అధినేత అంటున్నారు. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అలా లేవని అధికార పక్షం చెబుతోంది. దానికి ఎన్నో ఉదాహరణలు కూడా చూపిస్తోంది. అయితే దీని మీద న్యాయ పోరాటం చేస్తున్నామని వైసీపీ అంటోంది. ఈలోగా ఇరవై నెలలు గడచిపోయాయి. అంటే మూడవ వంతు అన్న మాట.

ప్రజలు కోరుకునేది అదే :

నిజానికి ఎమ్మెల్యేగా గెలిచిన వారు అసెంబ్లీకి తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. వారిని గెలిపించేది ప్రజలు ఎమ్మెల్యేగానే. వారు మంత్రి అవుతారా లేక ముఖ్యమంత్రి అవుతారా లేదా ప్రతిపక్ష నేత అవుతారా అన్నది ప్రజలు ఎవరూ ఆలోచించి ఓటేయరు. ఒక వేళ వారు కీలక స్థానాలలోకి వెళ్ళినా వారు ఆ ప్రాంతానికి ఎమ్మెల్యేగానే ఉంటారు. హోదా వల్ల వారికి అదనంగా ప్రయోజనం చేకూరే అవకాశం ఉండొచ్చు కానీ బేసికల్ గా అయితే తమ ఎమ్మెల్యే నియోజకవర్గం సమస్యల గురించి అసెంబ్లీలో ప్రస్తావిస్తారని ఓటేస్తారని వారు ఆశిస్తారు. మరి ఎమ్మెల్యేగా గెలిచిన వారు సభకు వెళ్లకపోతే ప్రజా తీర్పునకు మూల నిర్వచనానికీ కూడా విఘాతం కలుగుతుందని మేధావులు అంటున్నారు.

అసెంబ్లీకి దూరం ఎందుకు :

వైసీపీ విషయానికి వస్తే తమకు అసెంబ్లీలో మాట్లాడటానికి మైక్ ఇవ్వరని అంటోంది. సభకు వస్తే తాము తప్పకుండా అవకాశం ఇస్తామని స్పీకర్ చెబుతూ వస్తున్నారు. మరి అది ఏమిటో తెలియాలీ అంటే తప్పకుండా వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ వైసీపీ మాత్రం హాజరు కావడం లేదు. జగన్ వరకూ చూసుకుంటే ఆయన వెళ్లకపోయినా తన ఎమ్మెల్యేలను అయినా సభకు పంపించాల్సి ఉంది అని అంటున్నారు. ఇరవై నెలల కూటమి పాలనలో ఎన్నో ప్రజా సమస్యల మీద విపక్షంగా వైసీపీ ప్రశ్నించాల్సి ఉంది. అలా అసెంబ్లీ నుంచి ప్రశ్నిస్తే దానికి వచ్చే మైలేజ్ కానీ జనాల నుంచి వచ్చే స్పందన కానీ వేరు అని అంటున్నారు.

అవమానాలు తప్పవా :

ఇక వైసీపీ ఎమ్మెల్యేలు సభకు వస్తే అవమానిస్తారు అన్నది కూడా ఉంది. అలా అవమానిస్తే వాటిని ఫేస్ చేసేందుకు కూడా సిద్ధంగా ఉండాలని అంటున్నారు అపుడే జనంలో సానుభూతి అయినా పెరుగుతుంది అని అంటున్నారు. గతంలో చంద్రబాబుని వైసీపీ వారు నిండు అసెంబ్లీలో చేసిన కామెంట్స్ వల్లనే ఆయన సభకు ఇంకా రెండేళ్ళు సమయం ఉండగా నమస్కారం పెట్టి బయటకు వెళ్ళారు తిరిగి సీఎం అయ్యారు. అందువల్ల ఈ రోజు అవమానం రేపటి రోజున అధికారం అన్నది ఎన్నో సార్లు రుజువు అయింది. అయినా ప్రజల కోసం అవమానం పడతామని వైసీపీ నిర్ణయించుకుంటే ఆ లెక్కే వేరు అని అంటున్నారు.

రాంగ్ అవుతోందిగా :

వైసీపీ సభకు దూరంగా ఉండడం రాంగ్ డెసిషన్ గానే అంటున్నారు. వైసీపీలోనూ దీని మీద అంతర్గతంగా మధనం జరుగుతోంది కానీ ఎవరూ బయటకు ఏమీ అనలేని పరిస్థితి ఉంది అని అంటున్నారు. రాజకీయాలు అన్నవి ప్రజలకు సంబంధించినవి. వాటిని ప్రజా కోణంలో నుంచే చూడాలి. వారి ఆలోచనలనే నాయకులు పరిగణనలోకి తీసుకోవాలి. ఆ విధంగా ఆలోచిస్తే వైసీపీ బంగారం లాంటి బడ్జెట్ సెషన్ అవకాశాలని వదులుకుంటోంది అని అంటున్నారు. ఈ విషయంలో వైసీపీ పునరాలోచన చేస్తే బాగుంటుంది అన్న సూచనలు వెలువడుతున్నాయి. కానీ అలా జరుగుతుందా అంటే ఏమో వేచి చూడాల్సిందే.

ఏఐ నాయకత్వానికి అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ఒక పూర్తిస్థాయి లీడర్గా ఎదిగే సత్తా ఉందని చాట్జీపీటీ సృష్టికర్త 'ఓపెన్ఏఐ' సీఈవో శామ్ ఆల్ట్మన్ ప్రశంసించారు. అందుకు అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయని అన్నారు. భారత్లో చాట్జీపీటీని వారానికి 10 కోట్ల మంది యాక్టివ్ యూజర్లు ఉపయోగిస్తున్నారని, ఇది తమకు ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అని ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 16 నుంచి న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభం కానున్న 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక మీడియా కథనంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా తర్వాత భారత్లోనే తమకు అత్యధిక యూజర్లు ఉన్నారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక విద్యార్థి యూజర్లు కూడా భారత్ నుంచే ఉన్నారని, శాస్త్రీయ పరిశోధనల కోసం ఉద్దేశించిన 'ప్రిజమ్' అనే ఉచిత టూల్ వినియోగంలో భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని వివరించారు.వచ్చే వారం తాను భారత్లో పర్యటించనున్నట్లు ఆల్ట్మన్ తెలిపారు. ఏఐని "భారత్లోనే, భారత్తోనే, భారత్ కోసమే" అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. గతేడాది ఢిల్లీలో తొలి కార్యాలయాన్ని ప్రారంభించామని, ఈ ఏడాది కార్యకలాపాలను మరింత విస్తరించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఏఐ ప్రయోజనాలను అందరికీ అందించేందుకు ప్రభుత్వంతో కొత్త భాగస్వామ్యాలు కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు. అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా ఏఐని క్షేత్రస్థాయికి చేర్చడానికి 'యాక్సెస్, అడాప్షన్, ఏజెన్సీ' అనే త్రిముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్నామని తెలిపారు. ఇటీవలే నాలుగు భారతీయ నగరాల్లో 200 మందికి పైగా ఎన్జీవో ప్రతినిధులకు చాట్జీపీటీ వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

మేయర్ పీఠం ఎవరిది?

కరీంనగర్లో రసవత్తరంగా మారిన రాజకీయం

- మొదటి పేజి తరువాయి

ఇద్దరు కార్పొరేటర్లు సాయిజ్యోతి, శ్యామలతో పాటు, స్వతంత్రులుగా గెలిచిన కొమరయ్య, నందిని ఉదయ్, మల్లేశం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొత్తంగా ఐదుగురు కార్పొరేటర్లు హస్తం గూటికి చేరారు. హైదరాబాద్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఇదే సమయంలో, ఎంఐఎంకు చెందిన ముగ్గురు కార్పొరేటర్లతో పాటు, మరో స్వతంత్ర అభ్యర్థి మాజీద్ హుస్సేన్ కూడా కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

"కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తాము బలంగా నమ్ముతున్నామని, అభివృద్ధిని ఆకాంక్షించే కాంగ్రెస్లో చేరామని" పార్టీలో చేరిన కార్పొరేటర్లు తెలిపారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో మొత్తం 66 డివిజన్లకు ఎన్నికలు జరిగాయి. ఫలితాల ప్రకారం బీజేపీ 30 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9 సీట్లు సాధించాయి. మిగిలిన సీట్లు ఇండిపెండెంట్లు, ఎఐఎఫ్బీ వంటి చిన్న పార్టీలు గెలుచుకున్నాయి. మొత్తం కార్పొరేషన్ బలం 69 (66 ఎన్నికైన సభ్యులు + 3 ఎక్స్అఫీషియో సభ్యులు). మేయర్ పదవికి అవసరమైన మెజారిటీ మార్క్ 35.తాజా పరిణామాలతో కాంగ్రెస్ బలం పెరిగింది. అతిపెద్ద పార్టీగా ఉన్నప్పటికీ బీజేపీకి మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలం లేదు. దీంతో మేయర్ పీఠం కోసం పోరు హోరాహోరీగా మారింది. మిగిలిన స్వతంత్రులు, ఇతర పార్టీల మద్దతుతో ఎవరు అధికారాన్ని చేజిక్కించుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం

- మొదటి పేజి తరువాయి

ఆరోపణలు చేశారు. కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసు లను పంపడం, గూండాలను ఉపయోగిం చడం వంటి చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోమవారం మున్సిపల్ ఛైర్పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు.

కొత్తగూడెం మున్సిపాలిటీలో సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే సీపీఐకి మద్దతిస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ భాగస్వాములేనని, సంస్థకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సీపీఐకి అనుబంధంగా ఉన్న ఏఐటీయూసీ కూడా కాంగ్రెస్తో పొత్తును ఎలా అంగీకరించిందో అర్థం కావడం లేదని, దీని వెనుక ఎలాంటి ఒత్తిళ్లు ఉన్నాయో తెలియదన్నారు. ఎవరు కలిసినా, కలవకపోయినా సింగరేణి కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఆయన తేల్చిచెప్పారు.

గతంలో తమ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, వేలాది మంది గిరిజన యువతకు రాజకీయ అవకాశాలు కల్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. సుమారు 4.5 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనుల భూ హక్కులను కాపాడామని తెలిపారు.

బంగ్లాదేశ్లో ఎన్నికలు పూర్తి... మహ్మద్ యూనస్ పరిస్థితేంటి?

బంగ్లాదేశ్ రాజకీయాల్లో ఒక కీలక అధ్యాయం ముగిసి, కొత్త శకం ప్రారంభమవుతోంది. 2024లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా దేశాన్ని నడిపించిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్, ఎన్నికైన ప్రభుత్వానికి అధికారాన్ని బదిలీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) ఘన విజయం సాధించడంతో, ఆ పార్టీ చైర్మన్ తారిక్ రహ్మాన్ దేశ నూతన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుమారు 17 ఏళ్ల పాటు విదేశాల్లో ప్రవాస జీవితం గడిపిన ఆయన, ఇప్పుడు దేశ రాజకీయాల్లోకి పునరాగమనం చేస్తున్నారు.

ఫిబ్రవరి 17న జరగనున్న తారిక్ రహ్మాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా 13 దేశాల అధినేతలకు ఆహ్వానాలు పంపారు. దేశంలో స్థిరత్వం, సమగ్ర పాలన అందించి అభివృద్ధి పథంలో నడిపిస్తామని తారిక్ రహ్మాన్ ఇప్పటికే ప్రకటించారు. ఈ అధికార మార్పిడి నేపథ్యంలో, మహ్మద్ యూనస్ భవిష్యత్తుపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఆయనకు రాజ్యాంగబద్ధమైన పదవి, ముఖ్యంగా రాష్ట్రపతి పదవి ఇవ్వాలనే డిమాండ్ సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తోంది. యూనస్కు ఉన్న అంతర్జాతీయ ఖ్యాతిని ఉపయోగించుకుని, కొత్త ప్రభుత్వం దేశ దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. "దేశీయ వ్యవహారాలపై దృష్టి సారించే ప్రధాని, అంతర్జాతీయంగా పలుకుబడి ఉన్న రాష్ట్రపతి ఉంటే బంగ్లాదేశ్కు ఎంతో మేలు జరుగుతుంది" అని ప్రముఖ కాలమిస్ట్ డేవిడ్ బెర్గ్మాన్ వ్యాఖ్యానించారు.

ఈ ఊహాగానాలపై బీఎన్పీ వర్గాలు ఆచితూచి స్పందించాయి. ఎన్డీటీవీతో మాట్లాడుతూ తారిక్ రహ్మాన్ సన్నిహిత సలహాదారు హుమయూన్ కబీర్, "తారిక్ రహ్మాన్ సమగ్ర పాలనకు కట్టుబడి ఉన్నారు. దేశంలోని అత్యుత్తమ మేధావుల సేవలను వినియోగించుకోవాలని ఆయన భావిస్తున్నారు. యూనస్తో చర్చలు జరిగాయి కానీ, ఏ పదవీ ఖరారు కాలేదు. రాజకీయాల్లో ఏదీ అసాధ్యం కాదు, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఉత్తమ నిర్ణయం తీసుకుంటారు" అని పేర్కొన్నారు.అయితే, ఈ ప్రచారాన్ని మహ్మద్ యూనస్ కార్యాలయం ఖండించింది. ఆయన ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం మాట్లాడుతూ, "యూనస్కు రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి ఎంతమాత్రం లేదు. ఆయన ఏ రాజ్యాంగ పదవినీ ఆశించడం లేదు. తన పాత బాధ్యతల్లోకి తిరిగి వెళతారు. పేదరికం, నిరుద్యోగం, కర్బన ఉద్గారాలు లేని సమాజం అనే తన 'త్రీ జీరోస్' లక్ష్య సాధన కోసం పనిచేస్తారు. కొత్త సామాజిక వ్యాపారాలు ప్రారంభిస్తూ, యువతతో కలిసి పనిచేయడానికే ఆయన ప్రాధాన్యత ఇస్తారు" అని స్పష్టం చేశారు. తన పరిమిత కాలంలో దేశంలో శాంతి, స్థిరత్వం తీసుకురావడంలో యూనస్ సఫలమయ్యారని, ఇప్పుడు బాధ్యతలను కొత్త ప్రభుత్వానికి అప్పగించి రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలగనున్నారని ఆయన వివరించారు. దీంతో యూనస్ రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరపడినట్లయింది.

ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ 5 ప్రశ్నలు

- మొదటి పేజి తరువాయి

ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రధాని నరేంద్ర మోదీకి ఐదు సూటి ప్రశ్నలు సంధించారు. ఈ వివాదాస్పద ఒప్పందంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల జన్యుపరంగా మార్పు చేసిన (జీఎం) పంటలు, సోయా రైతులపై పడే ప్రతికూల ప్రభావాల గురించి రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రైతులకు అందుబాటులో ఉన్న రక్షణ కవచాలను కేంద్ర ప్రభుత్వం తొలగిస్తోందని ఆరోపించారు. ఈ ఒప్పందం కేవలం నేటి సమస్య కాదని, భవిష్యత్తులో భారత వ్యవసాయ వ్యవస్థపై మరో దేశానికి దీర్ఘకాలికంగా పట్టును అప్పగించడమేనని ఆయన విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ, ప్రధాని మోదీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ ఈ ఐదు ప్రశ్నలను లేవనెత్తారు.

1. డీడీజీ (డిస్టిల్లర్స్ డ్రైడ్ గ్రెయిన్) దిగుమతి చేసుకోవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? అంటే, అమెరికా జీఎం మొక్కజొన్నల నుంచి తీసిన ధాన్యాన్ని మన పశువులకు మేపడమేనా? ఇది మన పాల పరిశ్రమను అమెరికా వ్యవసాయ వ్యవస్థతో అనుసంధానం చేయదా?
2. జీఎం సోయా నూనె దిగుమతులకు అనుమతిస్తే.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మన సోయా రైతుల పరిస్థితి ఏంటి? మరోసారి ధరల పతనాన్ని వారు ఎలా తట్టుకుంటారు?
3. మీరు చెబుతున్న 'అదనపు ఉత్పత్తులు' జాబితాలో ఏముంటాయి? పప్పుధాన్యాలు, ఇతర సున్నితమైన పంటలను కూడా కాలక్రమేణా అమెరికా దిగుమతులకు తెరవాలనే ఒత్తిడికి ఇది సంకేతమా?
4. 'వాణిజ్యేతర అడ్డంకులు' తొలగించడం అంటే ఏమిటి? జీఎం పంటలపై భారత్ తన వైఖరిని నీరుగార్చాలా? సేకరణను బలహీనపరచాలా? లేదా భవిష్యత్తులో కనీస మద్దతు ధర, బోనస్లను నిర్వీర్యం చేయాలా?
5. ఒక్కసారి ఈ తలుపు తెరిస్తే, అది ఏటా మరింత పెద్దది కాకుండా ఎలా నివారిస్తాం? రైతులకు తగిన రక్షణ కవచాలు ఉంటాయా? లేక ప్రతి చర్చలోనూ మరిన్ని పంటలను బేరసారాలకు పెడతారా?

ఈ ప్రశ్నలకు జవాబులు ఇవ్వాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

మా డబ్బు, గిఫ్టులు మాకివ్వండి:

ఇంటింటికి వెళ్లి అడుగుతున్న ఓడిపోయిన అభ్యర్థులు

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోయిన కొందరు అభ్యర్థులు తాము పోలింగ్కు ముందు పంచిన నగదు, చీరలు, ఇతర బహుమతులు ఇవ్వాలంటూ ఓటర్లను అడగటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేయడానికి డబ్బుతో పాటు ఇతర బహుమతులు పంచుతుంటారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మూడుచింతలపల్లి పొన్నాల వార్డులో ఓ అభ్యర్థి తాను పంచిన వాటిని తిరిగివ్వాలని ఓటర్లను అడుగుతున్నారు. ఎన్నికలకు ముందు తాను ఇచ్చిన మందు, చీరలు, డబ్బు తిరిగి ఇవ్వాలని ఈ వార్డులో ఓడిపోయిన ఓ అభ్యర్థి అడుగుతున్నారు. సదరు అభ్యర్థి ఇంటింటికి తిరుగుతూ తన బహుమతులు వసూలు చేసుకునే ప్రయత్నం చేయడం గమనార్హం.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లోని తొమ్మిదవ వార్డులో కూడా ఓ అభ్యర్థి తనకు ఎవరెవరు ఓటు వేశారు, ఎవరు వేయలేదో ఇంటింటికి వెళ్లి లెక్కలు వేసుకుంటున్నారు. తనకు ఓటు వేయని వారు తాను ఇచ్చిన బహుమతులను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మున్సిపాలిటీ లోనూ ఒకటో వార్డులో ఓడిపోయిన ఒక అభ్యర్థి తాను పంచిన చీరలు, హాట్ బాక్సులు తిరిగి ఇవ్వాలని ఇంటింటికి వెళుతున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో శివ నామస్మరణతో హోరెత్తుతున్న శైవ క్షేత్రాలుం

శివనామ స్మరణ చేస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో బారులు తీరారు. అలాగే, కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలంలోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం, కీసర, వరంగల్లోని చారిత్రక శివాలయాలు భక్తజన సంద్రంగా మారాయి. 'హర హర మహాదేవ', 'శంభో శంకర' అంటూ భక్తులు చేస్తున్న జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణాలు దద్దరిల్లుతున్నాయి.

మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు వైభవంగా జరుగుతున్నాయి. రాత్రివేళ శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు, జాగరణ కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ఆర్టీసీ (టీజీఎస్ఆర్టీసీ) పలు శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలను కల్పించారు. శివపార్వతులు ఏకమైన ఈ పవిత్రమైన రోజున ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేస్తే సకల పాపాలు తొలగి పుణ్యఫలం దక్కుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు

- మొదటి పేజి తరువాయి

ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటులో నిలబడి రాహుల్ గాంధీ రైతుల ప్రయోజనాలను కాపాడతామని మాట్లాడటం నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడంలో కాంగ్రెస్కు సుదీర్ఘ చరిత్ర ఉందని, ఇప్పుడు వాణిజ్య ఒప్పందాల గురించి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ప్రతి చర్చలోనూ రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి హాని కలగకుండా సంపూర్ణ భద్రత కల్పించారని హామీ ఇచ్చారు. గత యూపీఏ ప్రభుత్వంతో పోలుస్తూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేసిన మేలును అమిత్ షా వివరించారు. మన్మోహన్ సింగ్ హయాంలో కేవలం రూ. 26,000 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, ప్రధాని మోదీ నాయకత్వంలో రూ. 1,29,000 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. గత దశాబ్ద కాలంలో కనీస మద్దతు ధరకు ఆహార ధాన్యాల సేకరణ పదిహేను రెట్లు పెరిగిందని తెలిపారు. "70 ఏళ్లుగా కాంగ్రెస్ రుణమాఫీ గురించి మాట్లాడిందే తప్ప చేసిందేమీ లేదు. కానీ మా ప్రభుత్వం, రైతులు అప్పులపాలు కాకుండా ఉండేందుకు ఏటా రూ. 6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది" అని ఆయన అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ పాడి రంగం దెబ్బతింటుందన్న విమర్శలను కూడా ఆయన తిప్పికొట్టారు. ప్రభుత్వం పాడి ఉత్పత్తి రంగాన్ని బలహీనపరచలేదని, మరింత బలోపేతం చేసిందని స్పష్టం చేశారు. అన్ని ఒప్పందాలలోనూ పాడి రంగానికి పూర్తి రక్షణ కల్పించామని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు కూడా ఈ చర్చకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత నెలలో భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముగియడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరడం వంటి పరిణామాల నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

- మొదటి పేజి తరువాయి

బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ కీలక కార్యక్రమంలో స్పీకర్ పాల్గొనడం ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న బలమైన, చిరకాల స్నేహానికి నిదర్శనమని విదేశాంగ శాఖ తెలిపింది. "చరిత్ర, సంస్కృతి, పరస్పర గౌరవంతో ముడిపడి ఉన్న పొరుగు దేశంగా, తారిఖ్ రెహమాన్ నాయకత్వంలో ఏర్పడుతున్న ఎన్నికైన ప్రభుత్వాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోంది. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్న బంగ్లాదేశ్కు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రకటనలో పేర్కొంది.ఫిబ్రవరి 12న 300 స్థానాలకు గాను 299 స్థానాలకు పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల ప్రకారం, బీఎన్పీ 209 సీట్లు గెలుచుకుంది. మరోవైపు, జమాత్-ఎ-ఇస్లామీ 68 స్థానాలు కైవసం చేసుకుంది. ప్రముఖ బంగ్లాదేశ్ పత్రిక 'ప్రొథోమ్ ఆలో' కథనం ప్రకారం, ఫలితాలు నిలిపివేసిన రెండు నియోజకవర్గాల్లోనూ బీఎన్పీ అభ్యర్థులే ఆధిక్యంలో ఉన్నారు.ఫిబ్రవరి 17న జాతీయ సంసద్ భవన్లో కొత్తగా ఎన్నికైన సభ్యులతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎ.ఎం.ఎం. నసీరుద్దీన్ ప్రమాణం చేయించనున్నారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్కు ఒక పురుషుడు ప్రధానమంత్రి కానున్నారు. అయితే, గత 18 నెలల తాత్కాలిక ప్రభుత్వ హయాంలో పెరిగిన అశాంతి, తీవ్రవాదాన్ని అధిగమించడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్గా నిలవనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా..

పెన్ పవర్
తెలంగాణ రౌండప్

శివ నామస్మరణలతో... మారుమోగిన కీసరగుట్ట

- మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్టలో భక్తజన కోటి..
- రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రులు,హర్యానా గవర్నర్..

తెలంగాణ ప్రభుత్వం తరపున, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు..

స్వామివారి కళ్యాణంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు దంపతులు..



పూజలో మంత్రి దంపతులు..

- కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ..
- రాష్ట్ర ప్రభుత్వం తరపున దుద్దిల్ల శ్రీధర్‌బాబు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణ..
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పూజలు..
- శివనామస్మరణతో మారుమోగిన కీసరగుట్ట.. శివలింగాలకు భక్తుల అభిషేకాలు..
- ప్రత్యేక ఏర్పాట్లతో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించిన జిల్లా అధికారులు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 15: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కీసరగుట్టపై వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివ నామస్మరణలతో మారుమోగింది.. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తుల రద్దీతో కిటకిట లాడింది, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐటీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో మంత్రిని ఘనంగా ఆహ్వానించి ఆశీర్వచనాలు అందించారు.. అనంతరం మంత్రి దంపతులు స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం నాడు ఆర్అండ్‌బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్, అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. పలువురు సీనియర్ న్యాయమూర్తులు కూడా కీసరగుట్టకు చేరుకుని, స్వామివారిని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.. ఈ సందర్భంగా దేవస్థానం పరిసర ప్రాంతం అంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. "ఓం నమశ్శివాయ" అనే శివ నామస్మరణతో కీసరగుట్ట మారుమోగింది. భక్తులు ఆలయ ప్రాంగణంలోని శివలింగాలకు స్వయంగా అభిషేకాలు నిర్వహిస్తూ శివార్చనలో నిమగ్నమయ్యారు.. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.. మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్టలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది.. భక్తి పరవశంలో వేలాదిమంది భక్తులు స్వామివారి కృపాకటాక్షం పొందారు

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను ఆహ్వానించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..

కీసరగుట్ట ఆలయం ఆవరణలో ఉన్న లింగాలకు అభిషేకాలు నిర్వహించిన భక్తులు..

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

కరీంనగర్ కాంగ్రెస్‌దే

- నిజామాబాద్‌లో బీజేపీ తప్పుకుంది కదా: కరీంనగర్ మేయర్ పదవిపై పొన్నం ప్రభాకర్
- నిజామాబాద్‌లో తప్పుకుంటున్నట్లు ధర్మపురి అరవింద్ చెప్పారన్న మంత్రి
- కరీంనగర్‌లో మెజారిటీ లేకుండా పదవి ఎలా దక్కించుకుంటారని ప్రశ్న
- కార్పొరేషన్‌లలో ప్రజాస్వామ్యబద్ధంగా మేయర్‌ను ఎన్నుకుంటారన్న మంత్రి

-4 లో

హైదరాబాద్ పెన్ పవర్:కరీంనగర్ మేయర్ పదవిపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీయే దక్కించుకుంటుందని వ్యాఖ్యానించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 30, కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9, మజ్లిస్ మూడు, ఇతరులు 10 స్థానాలు దక్కించుకున్నారు. ఇందులో ముగ్గురు ఇప్పటికే బీజేపీలో చేరారు. మేయర్ పదవిని దక్కించుకోవడానికి 34 కౌన్సిలర్ల మద్దతు అవసరం. ఇక్కడ బండి సంజయ్ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఓటు వేయవచ్చు.

ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్.. జయంతి ఉత్సవాలు..

దుండిగల్ పరిధిలోని తాండా-1, తాండా-2 వాసులు భక్తి శ్రద్ధలతో వేడుకలు..

- ముఖ్య అతిథిగా హాజరై పూజలో పాల్గొన్న దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్..
- మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ జన్మదిన వేడుకలు..
- బీఆర్ఎస్ యువ నాయకుడు జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..
- ముఖ్యఅతిథితో కలిసి భక్తులకు అన్నప్రసాదం పంపిణీలో శంకర్ నాయక్..
- భోగ్ బండర్, ప్రత్యేక పూజలు, సామూహిక ప్రార్థనల నిర్వహించిన గిరిజనులు..
- పలువురు నాయకులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు..

-4 లో

ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్... జయంతి ఉత్సవాలు

సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో.. దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్..

మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, యాగంలో పూజలు..

దుండిగల్ పరిధిలోని తాండా-1, తాండా-2 వాసులు భక్తి శ్రద్ధలతో వేడుకలు..

- ముఖ్య అతిథిగా హాజరై పూజలో పాల్గొన్న దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్..
- మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ జన్మదిన వేడుకలు..
- బీఆర్ఎస్ యువ నాయకుడు జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..
- ముఖ్యఅతిథితో కలిసి భక్తులకు అన్నప్రసాదం పంపిణీలో శంకర్ నాయక్..
- భోగ్ బండర్, ప్రత్యేక పూజలు, సామూహిక ప్రార్థనల నిర్వహించిన గిరిజనులు..
- పలువురు నాయకులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు..

అన్న ప్రసాదం పంపిణీలో ఇన్‌స్పెక్టర్ సతీష్, శంకర్ నాయక్..

వేడుకలకు హాజరైన ముఖ్య అతిథులు, పలువురు నాయకులు..

దుండిగల్, పెన్ పవర్, ఫిబ్రవరి 15: దుండిగల్ జీహెచ్ఎంసి సర్కిల్-59 పరిధిలోని తాండ1, తాండ2, గాగిల్లాపూర్ తాండ ప్రాంతాల్లో బంజారా సమాజ ఆధ్యాత్మిక గురువు అయిన సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా భోగ్ బండర్ కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజలు, సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఆలయ పూజారులు శ్రీ శంకర్ భావాలాల్ మహారాజ్, వెంకటేష్ మహారాజ్ ఆశీర్వచనాలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి..

మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో దుండిగల్ పియస్ నుండి ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి, ఎస్ఐ రంజిత్‌తో కలిసి ఇన్‌స్పెక్టర్ పి.సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.. విశేషంగా సాగిన ఈ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు, శంకర్ నాయక్ కుమారుడు కాబోయే బీఆర్ఎస్ యువ నాయకుడు జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సాహంతో తేలియాడారు.. ఈ వేడుకలు బంజారా సమాజ ఐక్యతను, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక సందేశాలను మరింత బలపరిచినట్లు నిర్వాహకులు శంకర్ నాయక్, ఆయన కుమారుడు జగదీష్ నాయక్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ, ఎస్ఐలు రంజిత్ రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రవీందర్ నాయక్, ప్రవీణ్ నాయక్, హనుమంతు నాయక్, శివా నాయక్, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్, దశరథ్ నాయక్, నగేష్, అశోక్ కుమార్, వినయ్, ధనరాజ్, విజయ్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకలు..

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ముఖ్య అతిథి దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్..

కరీంనగర్ కాంగ్రెస్‌దే

- 3 పేజి తరువాయి

ఈ క్రమంలో బీజేపీకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ, నిజామాబాద్‌లో మేయర్ పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ధర్మపురి అరవింద్ ప్రకటించారని గుర్తు చేశారు. పూర్తి మెజారిటీ రాకపోవడంతో ఆ నిర్ణయం తీసుకున్నట్లు స్వయంగా ఎంపీ తెలిపారని అన్నారు. కరీంనగర్‌లో మెజారిటీ లేకుండానే మేయర్ పదవి దక్కించుకుంటామని బండి సంజయ్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. కార్పొరేషన్‌లలో ప్రజాస్వామ్యబద్ధంగా మేయర్‌ను ఎన్నుకుంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అభివృద్ధికి సహకరిస్తామని, అందరినీ కలుపుకుని మేయర్ పీఠం దక్కించుకోవడానికి ప్రయత్నిస్తామని పొన్నం ప్రభాకర్ అన్నారు. మేయర్ పదవి దక్కించుకోవడానికి బీజేపీ ఎలాంటి ప్రయత్నాలు చేస్తుందో తామూ అదేవిధంగా చేస్తున్నామని అన్నారు. మేయర్, ఛైర్ పర్సన్ పదవుల కోసం క్యాంపు రాజకీయాలు ఉంటాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పలు శివాలయాలో పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

పెన్ పవర్, ఫిబ్రవరి 15 మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గం లోని ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని సహస్ర రామలింగేశ్వర స్వామి దేవాలయం మరియు మీర్పేట్ హెచ్ బి కాలనీ లోని కైలాషగిరి మల్లికార్జునస్వామిదేవాలయం,లోస్థానిక.కాంగ్రెస్,నాయకులతో కలిసి,ప్రత్యేక పూజలో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి గారు, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, ఈవో శ్రీనివాస్,అంజిరెడ్డి సీతారాం రెడ్డి ,విటల్ నాయక్ ,పెద్ది నాగరాజ్ ,పాకాలరాజు ,అల్లురయ్య,పెద్దిశ్రీనివాస్,అజీజ్,భూపాల్ రెడ్డి,టిల్లుయాదవ్,నరసింహ, శ్రీకాంత్ రెడ్డి,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,లింగంవెంకట్రావు ,అనిల్,ఉష,భవాని,సునీత,రాణి మీర్పేట్ ఎస్ బి కాలనీ అధ్యక్షులు పోలేపకాఅంజయ్యగారు,శ్రీనివాస్,ముదిరాజ్,మల్లికార్జున్,ఉదయ్ కిరణ్,సమ్మయ్య,అనిల్ గుప్తా,సురేష్,గౌడ్,జెమిని,రాజేష్,నవీన్,నిక్కిగౌడ్,రమేష్,సురేష్,సునీత,రాజేశ్వరి,ప్రణీత్ రెడ్డి,ఉపేందర్,రెడ్డి,యాదయ్య,ప్రభాకర్,శివ గుప్తా,దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



చింతకానిమండలం సమీపంలోని వల్లపురం గ్రామంలో మహాశివరాత్రి తిరణాలు ఘనంగా నిర్వహించారు

పెన్ పవర్, ఫిబ్రవరి 15 చింతకాని మండల పరిధిలోని వల్లాపురం గ్రామ సమీపములోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం మహాశివరాత్రి తిరణాలు ఘనంగా నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చుతూ.. భక్తులకు కొంగుబంగారాన్ని అందిస్తున్న మహాశివుడి మహాశివరాత్రి పర్వదినాన హర హర మహాదేవ.. అంటూ శ్రీ మల్లికార్జున స్వామిని భక్తిప్రపత్తులతో కొలిచేందుకు భక్తులు.. చిన్నా, పెద్ద అందరూ ఆలయాలకు క్యూ కట్టారు. ఈ తిరణాలకి చింతకాని, బోనకల్, ముదిగొండ మండల వారు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అంట్లు తీర్చుకొనినది తీరాల్లో భక్తుల పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. మల్లిఖార్జున స్వామివారి దర్శనం చేసుకుని స్వామి వారి ఆశీర్వాదం పొందారు ఈ మహాశివరాత్రి ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు అన్ని రకాల వసతులు, భద్రత ఏర్పాట్లు కల్పించారు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాలు, ఊరేగింపు తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించి పోలీస్ బందోబస్తు పకడ్బందీగా నిర్వహించి వచ్చేభక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ఖమ్మం నుండి 30 మంది మహిళలు 20 మంది పురుషులు వచ్చిన భక్తులకు క్యూ లైన్ లో స్వామివారి ఆశీర్వాదం, ప్రసాదం పొందేలా ప్రతి ఒక్కరుకి ఉచిత సేవలు అందజేశారు, ఈ కార్యక్రమంలోవాడేలక్ష్మి, అనురాధ, వల్లభనేని వెంకటేశ్వర్లు, నరసింహారావు, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పోలీస్ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన తిమ్మినేని పాలెం గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు

పెన్ పవర్, ఫిబ్రవరి 15 చింతకాని మండలం తిమ్మినేనిపాలెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 10వ తారీఖు నుంచి ముదిగొండ బోనకల్ చింతకాని 3 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ థండర్స్ మరియు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.
ఐపీఎల్ మ్యాచ్ నిర్వహించినట్లే జాతీయ జెండా మధ్యలో ఉంచి ఇరుజట్లు కూడా జాతి ఫ్లాగ్స్ పట్టుకొని జాతీయ గీతాన్ని పాడి మ్యాచి నిర్వహించడం జరిగింది.
22 టీంలు క్రికెట్ టోర్నమెంట్ ఆడగా నాలుగు రోజులు హోరాహోరీగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు కొమ్ము ప్రభు అందజేశారు...మొదటి బహుమతి... కొమ్ము ప్రభు తిమ్మినేనిపాలెం సర్పంచ్..15116.. రెండవ బహుమతి.. చెరుకూరి ఆదినారాయణ సీతారామమ్మ గార్ల జ్ఞాపకార్థంగా వారి కుమారులు చెరుకూరి నాగేశ్వరరావు వెంకటేశ్వరరావు ..13116.. మూడవ బహుమతిగా.. కూచిపూడి బుచ్చిబాబు .. తిమ్మినేనిపాలెం ఉపసర్పంచ్... 10.116. అందించడం జరిగింది..... తిమ్మినేనిపాలెంలో క్రికెట్ నిర్వహించిన టోర్నమెంట్ సభ్యులందరూ కూడా.. గ్రామ పెద్దల సహకారంతో టోర్నమెంటు చాలా హ్యాపీగా ముగించడం... డిస్ట్రిబ్యూట్ ప్రైస్ డిస్ట్రిబ్యూట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా... తిమ్మినేనిపాలెం సర్పంచ్ కొమ్ము ప్రభు ఉప సర్పంచ్ బుచ్చిబాబు మరియు గతంలో హెచ్ఎం చేసిన లక్ష్మీనారాయణ ... మరియు అంబేద్కర్ స్వచ్ఛంద సేవ అధ్యక్షులు అంబేద్కర్ నాగరాజు మరి అదే విధంగా నాలుగు రోజులు ఎంపైర్ కూడా వ్యవహరించడం... మరియు తిమ్మినేనిపాలెం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది..
కమిటీ సభ్యుల్ని గ్రామ పెద్దలు, అంబేద్కర్ నాగరాజు కలిసి సీల్డ్ ను మెడలో వేసి కమిటీని సత్కరించి ప్రతి ఒక్కరికి సన్మానించడం మరియు అంబేద్కర్ నాగరాజుకి సాల్వాతో సత్కరించి,నూతన వస్త్రాలు అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కమిటీ సభ్యులు సభ్యులు ఐక్యంగా ఉండి ఎంతో ఘనంగా జరిగినందుకు గ్రామ ప్రజలకి యూత్ సభ్యులకి కృతజ్ఞతలు తెలిపారు

బంజారా వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి వేడుకలు

పెన్ పవర్, ఫిబ్రవరి 15 కుషాయిగూడ డివిజన్లోని కృష్ణన్ రెడ్డి నగర్ బంజారా కాలనీలో బంజారా వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287 వ జయంతి వేడుకలు ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ గారు ముఖ్య అతిథులుగా హాజరై,శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, బంజారా సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.బంజారా వంశంలో ధైర్యం, సాహసం కలిగించి, ఆధ్యాత్మిక కిరణాలు ప్రసరింప చేయడానికి జన్మించిన మహనీయుడు సంత్ సేవాలాల్.1739లో రాయలు ఏలిన రాయల సీమలో గుత్తి లో అవతరించిన వర ప్రసాదం సేవాలాల్.
సప్త మాతృకల ఆశీస్సులతో దివ్య తేజమై వెలిగిన శక్తి పుంజం సంత్ సేవాలాల్ గారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీ విఠల్ నాయక్ గారు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ గారు.ఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్ అనే ఆలోచన తోప్రజలనుఏకం.చేశారన్నారు.విద్య, ఉద్యోగ,సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని,పూర్వీజులు అందించిన విలువలు, సంప్రదాయం మరిచిపోవద్దని చాటిన మహాత్ముడన్నారు.
12 ఏళ్ల వయస్సు లో భృగరాజు గురువు సమక్షంలో దీక్ష పొంది,జంతుబలులను నిరసించి, అమ్మవారికి పొంగలిని నైవేద్యం పెట్టి, భక్తి సాగరంలోమునిగాడు.తినడానికి తిండి లేకున్నా ధర్మాన్ని వదలక, సట్లీ పూజ, హోలీ సంప్రదాయ పండుగలతో ప్రజల్లో ధార్మిక భావన పెంచి,భక్తి మార్గం లో నడవాలని ప్రజలకు బోధించాడన్నారు.ఆధ్యాత్మిక చైతన్యంతో నిండి,విలువలు విద్యను ఆర్జించి, నాగరికతతో జీవిస్తూ,ఇతర మతాల్లోకి చేరకుండా,తన ధర్మాన్ని కాపాడుకోవటం అనే సూత్రాలతో ఉద్యమించిన సంత్ సేవాలాల్ మహారాష్ట్ర లో సమాధి పొంది, సేవా నిరతి ని, ఆధ్యాత్మిక చింతనను, భగవత్ తత్వాన్ని పంచిన ఈయన, అందరికిమార్గదర్శకుడన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సాయిలు గారు,కానిస్టేబుల్ జైపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ టిల్లు యాదవ్, మూర్తుజా, ప్రకాష్ రెడ్డి, జై, హీరాలల్ నాయక్ గార్లు మరియు బంజారా వెల్ఫేర్ యూత్ నాయకులు గుగులోత్ వెంకటేష్, శేఖర్,జి శంకర్, సురేష్, వినోద్,డి మల్లేష్, జి కుమార్,పి ప్రశాంత్,ఎల్ రమేష్, జే.జయిల్ సింగ్,బి రాజేందర్,ఈ రాజేష్, ఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి నాటి గోదావరి హారతిని తనివి తీర వీక్షించి జన్మ ధన్యం...

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో దామోదర్ రావు...

పెన్ పవర్, ఫిబ్రవరి 15 దేవతలు తేజస్స్వరూపులని, వాళ్ళవి తేజోమయ దేహాలని, అందువల్ల వారికి హారతి రూపంలో తేజస్సుని సమర్పించడం ఎంతో ప్రీతికరమని, గంగానది గంగామాత దేవత కాబట్టి ఆమెకు గంగా హారతి ఇచ్చే సంప్రదాయం కాశీ క్షేత్రంలో విశేషంగా ఉందనీ, అదే పద్ధతిలో గోదావరీమాత కూడా దేవతా స్వరూపిణి కాబట్టి ఆమెకు కూడా హారతి రూపంలో విశిష్ట సేవను అందించాలని సంకల్పించడం ప్రశంసించదగ్గ విషయమని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో దామోదర్ రావు అన్నారు.

ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలం లోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదిహారతి కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాయోధ్య భద్రాద్రి యందు ధర్మ స్వరూపుడైన శ్రీరామచంద్రుడు కొలువై ఉన్న ఆభద్రాద్రి యందలి గోదావరికి హారతి ఇవ్వటం ఎంతో విశేషమని, దానిని దర్శించిన వారి పుణ్య భాగ్యం అనంతమని, అటువంటి మహత్తర హారతి శివరాత్రితో కలిసి రావటం ఎంతో విశేషమని, దానిని దర్శించిన వారికి అదృష్టం వర్ణింప లేనిదని, శివరాత్రి, నిత్య శివరాత్రి, పక్షశివరాత్రి ,మాస శివరాత్రి, మహాశివరాత్రి అని నాలుగు విధాలుగా ఉంటుందని, అందులో జన్మకో శివరాత్రి అనిపించుకునే మహాశివరాత్రి నాటి మహాదేవుని సేవ చాలా గొప్పదని, పరమశివుని అనుగ్రహాన్ని పొందటానికి ఇంతకు మించిన అవకాశం లేదని, గౌతమ మహాముని తపశ్శక్తి వల్ల పరమశివుని జటాజూటమునుండి వెలువడినదే గౌతమి అంటే గోదావరి అని, తనను లోకమునకు అనుగ్రహించిన పరమశివుని మహాపర్వం మహాశివరాత్రి శివ పూజతో బాటు తనకు హారతి ఇస్తే గోదావరి మాత పరమానంద భరితురాలవుతుందని, అలా పరమశివుని యొక్క ,గోదావరీ మాత యొక్క, సీతారాముల యొక్క అనుగ్రహ భాగ్యాన్ని అందరూ పొందటం కోసం సమర్పించే మహాశివరాత్రి నాటి గోదావరి హారతిని తనివి తీర వీక్షించి జన్మ ధన్యం చేసుకోవాలని ఆయన అన్నారు.

అనంతరం భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామవజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం, అలాగే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేశ విదేశాల నుండే కాక ఇతర జిల్లాల నుండి మరియు భద్రాచలం పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో నదిహారతి కార్యక్రమములో పాల్గొని భక్తి భావంతో ఉప్పొంగిపోతున్నారని అన్నారు.

అనంతరం పురోహితులు

గోదావరి హారతి విశేషాలను మరియు మహాశివరాత్రి పర్వదినానికి సంబంధించిన విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులనే సృష్టింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణ అర్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యములో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు.

అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి నోముల అనంతరెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, అనిత, సాయి కిరణ్ రెడ్డి, పులుసు సత్యమ్మ, సత్తిరాజు నాగ కుమారి, సాయి ఊహశ్రీ, బిందు మాధవి, నరసింహారావు, రాణి, పవన్ కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరి కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సామెత శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజ్ ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు భద్రాచలం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి.

- భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు

పెన్ పవర్, ఫిబ్రవరి 15 భద్రాచలం మండల ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, రేపు అనగా ది.16.02.2026 సోమవారం నాడు ఉదయం గం. 10:30 ని. ల నుండి మధ్యాహ్నం 1.00 గం. ల వరకు తహశీల్దార్ కార్యాలయం, భద్రాచలం నందు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ కార్యక్రమమునకు అన్ని శాఖల మండలా ధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు, ఇట్టి కార్యక్రమమునందు మీ యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అందుకు ప్రజలందరూ తప్పనిసరిగా ఈ

ప్రజావాణికి వచ్చి దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలుపుతూమండల ప్రజలు ఇట్టి అవకాశమును సద్వినియోగ పరచుకొనవలసినదిగా ఆయన కోరారు.

నేరేడ శివయ్య సన్నిధిలో డిప్యూటీ సీఎం భట్టి దంపతుల ప్రత్యేక పూజలు..

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

పెన్ పవర్, ఫిబ్రవరి 15 రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులు ఆదివారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరేడ గ్రామంలో పర్యటించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో వెలసిన శివాలయాన్ని సందర్శించిన ఆయనకు స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

భక్తిశ్రద్ధలతో శివార్చన

ఆలయానికి చేరుకున్న భట్టి విక్రమార్క దంపతులకు ఆలయ పండితులు, నిర్వాహకులు పూర్ణకుంభంతో వేద మంత్రోచ్ఛారణల మధ్య సాదర స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో శివపార్వతులకు దంపతులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీల ప్రారంభం

ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. మైదానంలోకి వెళ్లిన భట్టి, ఇరు రాష్ట్రాల క్రీడాకారులను వ్యక్తిగతంగా పరిచయం చేసుకుని, వారిని అభినందించారు. స్వయంగా టాస్ వేసి క్రీడలను ప్రారంభించిన ఆయన, యువతలో క్రీడా స్ఫూర్తిని నింపారు. ఆట ప్రారంభమైన తర్వాత భట్టి విక్రమార్క దంపతులు కాసేపు అక్కడే ఉండి ఎంతో ఆసక్తిగా, సరదాగా కబడ్డీ పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు మరియు భారీ సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ఇప్పుడు అనగలరా.. ఓరి పోట్టోడా అని?

హైదరాబాద్ పెన్ పవర్: ప్రత్యర్థిని గౌరవించాలి. మర్యాద ప్రదర్శించాలి. అప్పుడు మాత్రమే అతడి బలం ఎంతన్న వాస్తవాన్ని గుర్తించే వీలు ఉంటుంది. అందుకు భిన్నంగా విపరీతమైన అహంకారం. తమకు మించినోళ్లు ఎవరు ఉండరనే అతిశయం. తమ తెలివికి మించినోళ్లు ఎవరు రారన్న మైండ్ సెట్ తో ఉంటే.. నోటి నుంచి అడ్డూ అదుపు లేని మాటలే వస్తాయి. దీనికి తోడు కలిసి వచ్చే కాలంలో.. తాము ఏమన్నా తిరుగులేని పరిస్థితి. తాము ఏం చేసినా ప్రశ్నించే ధైర్యం లేకుండా ఉన్న సమయాల్లో భవిష్యత్తు పట్ల మరింత అప్రమత్తంగా ఉంటే.. అలాంటి తిరుగులేని కాలం సుదీర్ఘంగా సాగుతుంది. అందుకు భిన్నంగా అవసరం లేకున్నా నోటికి పని చెప్పటం.. ప్రత్యర్థుల మీద ఇష్టం వచ్చినట్లుగా నోరు పారేసుకుంటే జరిగే నష్టం ఎలా ఉంటుందో బీఆర్ఎస్ అధినాయకత్వానికి ఇప్పటికైనా అర్థమై ఉండాలి.ఆసక్తికర అంశం ఏమంటే.. 2023లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ ను.. ఆ పార్టీని అన్నీ తానై నడిపించిన రేవంత్ ను తమకు అసలుసిసలు ప్రత్యర్థిగా ఒప్పుకునేందుకు బీఆర్ఎస్ సూపర్ బాస్ కేసీఆర్ కానీ.. చిన్న బాస్ కేటీఆర్ కానీ.. బీఆర్ఎస్ కు అదనపు బలంగా భావించే హరీశ్ కానీ ఒప్పుకోరు. నిజానికి వీరి తీరే పార్టీకి అతి పెద్ద సమస్యగా చెబుతారు. ప్రత్యర్థిని అంచనా వేసే విషయంలో వాస్తవాన్ని మరిచి.. అతిశయంతో తమను తాము అతిగా ఊహించుకోవటం.. తమ బలాన్ని అధికంగా లెక్కలు వేసుకోవటం ఎప్పుడైతే తగ్గిస్తారో అప్పుడే గులాబీ పార్టీకి మంచి రోజులు వస్తాయన్న మాట వినిపిస్తోంది.సీఎం రేవంత్ ను ఉద్దేశించి గులాబీ పార్టీ అధినేతలు ఎన్నెన్ని మాటలు అన్నారో.. ఎంత చులకనగా చూశారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఓరి పోట్టోడా అంటూ బాడీషేమింగ్ కు సైతం వెనుకాడలేదు. అయితే.. రేవంత్ ఇలాంటి వ్యాఖ్యలకు నోటితో మాత్రమే కాదు చేతలతోనూ సమాధానాలు చెప్పేయటం కనిపిస్తుంది. తాజాగా వెల్లడైన స్థానిక ఎన్నికల

ఫలితాల తర్వాత అయినా.. బీఆర్ఎస్ అధినాయకత్వం కళ్లు తెరిస్తే మంచిదని చెబుతున్నారు. ఇప్పటికైనా వాస్తవ పరిస్థితుల్ని సరిగా మదింపు చేయాలన్న సూచన బలంగా వినిపిస్తోంది.

తెలంగాణ ఉద్యమ సమయంలో తమకు తిరుగులేని అధిక్యత ఉన్న నిజామాబాద్ జిల్లా ఇప్పుడు దూరం కావటం.. తెలంగాణలోని ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ రెండింటిలోనూ బలం అంతకంతకూ తగ్గుతున్న విషయాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే మంచిది. ముఖ్యమంత్రి రేవంత్ ను తక్కువగా అంచనా వేస్తూ.. ఆయన్ను నాలుగు మాటలతో ఇష్టమొచ్చినట్లుగా అనటం వల్ల పెద్ద ప్రయోజనం ఉండదని.. ౦

ఎన్నికల్లో ఆయన వ్యూహాలకు చెక్ పెట్టి పార్టీ గెలుపొందేలా చేయటమే తమ ముందు ఉన్న పెద్ద టాస్కు అన్న విషయాన్ని గులాబీ పార్టీ నేతలు ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. లేదంటే.. ఎవరి కర్మకు ఎవరు బాధ్యులు చెప్పండి.

బీఆర్ఎస్ బోల్తాకు కారణమెవరు? త్రిమూర్తుల్లో ఎవరి వైఫల్యం ఎంత!

హైదరాబాద్ పెన్ పవర్: పదేళ్ల అప్రతిహత విజయం.. తిరుగులేని అధికారం.. తెలంగాణ అంటేనే గులాబీ జెండా అన్న రేంజ్ నుంచి, ఇప్పుడు ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి! అసలు 'బంగారు తెలంగాణ' రథచక్రాలు ఎక్కడ ఊడాయి? ఉద్యమ కెరటం నుంచి జాతీయ రాజకీయాల కలల వరకు వెళ్లిన ప్రయాణం.. ఒక్కసారిగా పాతాళానికి ఎందుకు పడిపోయింది? ఈ పతనానికి బాధ్యులెవరు? కేసీఆర్ వ్యూహం తప్పిందా? కేటీఆర్ అతి విశ్వాసం కొంపముంచిందా? లేక హరీష్ రావును పక్కన పెట్టడం శాపమైందా? గులాబీ పార్టీలో త్రిమూర్తుల వైఫల్యమే ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఓటరు నాడిని పసిగట్టడంలో వరుసగా విఫలమవుతున్న గులాబీ దళం భవిష్యత్తుపై కార్యకర్తల్లో ఆందోళన కనిపిస్తోందని విశ్లేషిస్తున్నారు.

తెలంగాణ ఇంటి పార్టీగా గుర్తింపు పొందిన బీఆర్ఎస్, సొంత గడ్డపైనే ఎందుకు పరాజయం పాలవుతోంది అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి సహజంగా గెలుపు అవకాశాలు ఉన్నప్పటికీ ఓట్ల శాతంలో భారీ వ్యత్యాసం గులాబీ పార్టీ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోందని అంటున్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల బలం చెక్కు చెదరకపోయినా, పార్టీకి దూరమైన వర్గాలను తిరిగి ఆకట్టుకోవడంలో బీఆర్ఎస్ అధిష్టానంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషిస్తున్నారు. తెలంగాణ అంటే కేసీఆర్ అన్నట్లు నినదించిన గులాబీ దళం మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిని తేలిగ్గా తీసుకునే ప్రయత్నాలు చేయడమే ఆశ్చర్యానికి గురిచేస్తోందని అంటున్నారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత తాము 30కి పైగా స్థానాలు గెలుచుకుంటామని ఆశిస్తే, 17 వచ్చాయని, బీజేపీకి అసలు ఒక్కస్థానం కూడా దక్కలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆయన ఇలా మాట్లాడటం చూసిన వారు మున్సిపల్ ఎన్నికల్లో అపజయాన్ని అంగీకరించేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా లేదని అంటున్నారు. మొత్తం పోటీ చేసిన స్థానాలు కాకుండా, ఆశించిన స్థానాల్లో సగం గెలుచుకోవడం గొప్పగా బీఆర్ఎస్ భావిస్తోందా? అని ప్రశ్నిస్తున్నారు.

వాస్తవానికి మున్సిపల్ ఎన్నికలే కాదు.. 2023 ఎన్నికల్లో అధికారం కోల్పోయిన నుంచి నేటి వరకు ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తన ప్రభావం చూపలేకపోతోందని అంటున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సరైన రీతిలో పనిచేయకపోవడమే అన్న విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్న భావనపైనే బీఆర్ఎస్ పార్టీ ఉండిపోయిందని అంటున్నారు. బీఆర్ఎస్ నేతలకు ఉన్న వ్యతిరేకతను ప్రజా వ్యతిరేకతగా భావిస్తూ తప్పులో కాలేస్తున్నారా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డిని ఆ స్థానంలో చూడటానికి బీఆర్ఎస్ అధిష్టానం ఇప్పటికీ ఇష్టపడటం లేదు. ఈ కారణంగానే ఎక్కువ నష్టపోతున్నట్లు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యవహారశైలి కూడా పార్టీని దెబ్బతీస్తోందని చెబుతున్నారు. ఎన్నికల అనంతరం ఫాం హౌసుకు వెళ్లిపోయిన కేసీఆర్ ఇప్పటికీ అక్కడి నుంచి బయటకు వచ్చే ప్రయత్నాలు చేయడం లేదని అంటున్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను దిశానిర్దేశం చేయాల్సిన కేసీఆర్ తన బాధ్యతలను పూర్తిగా కేటీఆర్, హరీశ్ రావుకు వదిలేసినట్లు వ్యాఖ్యానిస్తున్నారు. దీనినే అస్త్రంగా మలుచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు కేసీఆర్ ను దూరం చేయడంలో సక్సెస్ అయ్యారని అంటున్నారు. తెలంగాణ జాతిపితగా కేసీఆర్ ను బీఆర్ఎస్ అభివర్ణిస్తే, సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా జాతిపిత వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. దీనివల్ల కేసీఆర్ ను చులకన చేసే అస్త్రాలు బీఆర్ఎస్ స్వయంగా అందించిందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి తనను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్నా, కేసీఆర్ మౌనంగా ఉండటం, తానొస్తే చీరేస్తానంటూ హెచ్చరించి ఆ వెంటనే ఫాం హౌసుకు వెళ్లి తాళాలు వేసేసుకోవడం వల్ల కూడా బీఆర్ఎస్ శ్రేణులు ఇబ్బంది పడుతున్నాయని చెబుతున్నారు.

ఇలా తండ్రికొడుకులు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలను తిప్పికొట్టడంలో విఫలమవుతున్నారని అంటున్నారు. అదేసమయంలో సొంత ఇంటిని చక్కబెట్టుకోవడం లో కూడా బీఆర్ఎస్ తడబాటు ప్రదర్శిస్తోందని చెబుతున్నారు. ప్రధానంగా కేటీఆర్ ను లక్ష్యంగా చేసుకుని కేసీఆర్ కూతురు కవిత చేస్తున్న వ్యాఖ్యలు సైతం పార్టీలో కలకలం రేపుతున్నాయి. దీనివల్ల క్షేత్రస్థాయిలో

ప్రజలు కూడా కేసీఆర్ ఇంటి సమస్యను చక్కదిద్దుకోలేని పరిస్థితిలో ఉన్నారని, ఇక తమ సంగతి ఏం చూస్తారన్న భావనకు వచ్చేస్తున్నారని అంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్న వర్గాలు కేసీఆర్ గైర్హాజరీ వల్ల బీజేపీ వైపు మొగ్గు చూపడం కూడా నష్టం చేకూర్చుతోందని అంటున్నారు.కేసీఆర్ స్థానంలో కేటీఆర్ ను ఊహించుకునేందుకు ప్రజలు ఇంకా సిద్ధపడటం లేదని, కేటీఆర్ సైతం అందరి ఆమోదం పొందడంలో తడబడుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే సమయంలో హరీశ్ రావు సేవలకు పరిమితులు విధించడం వల్ల కూడా బీఆర్ఎస్ కు నష్టం చేస్తుందని అంటున్నారు. తాజా ఎన్నికల్లో హరీశ్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లాలో చెప్పుకోదగిన ఫలితాలు సాధించిందని, కానీ ఆయనను ఇతర ప్రాంతాల్లో తిప్పే విషయంలో అధిష్టానం సరైన నిర్ణయం తీసుకోలేకపోతోందని అంటున్నారు. మొత్తానికి బీఆర్ఎస్ అధిష్టానం ఆలోచనలో మార్పు వస్తే కానీ ఎన్నికల్లో ఫలితాలు మారే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు.

మంత్రులకు హంగ్ పరీక్ష.. రేవంత్ కు 'పవర్' ఛాన్స్

హైదరాబాద్ పెన్ పవర్: కొన్ని సమస్యలకు కాలం మాత్రమే పరిష్కరిస్తుందని చెబుతారు. రాజకీయాల్లో అయితే ఈ మాటకు అర్థం ఇట్టే తెలుస్తుంది. మిగిలిన రాజకీయ పార్టీలకు భిన్నంగా కాంగ్రెస్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఈ పార్టీలోని నేతలతో సమస్య ఏమంటే.. తమ స్థాయికి మించి తమను తాము ఊహించుకుంటారు.

ఎక్కడిదాకానో ఎందుకు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీనే తీసుకోండి. రేవంత్ ప్రభుత్వంలోని మంత్రుల్లో ఎక్కువ మంది తమను తాము ముఖ్యమంత్రితో సమానంగా ఊహించుకోవటం కనిపిస్తుంది. నిజానికి వారికి అంత సీన్ ఉందా? లేదా? అన్నది సామాన్యుడు సైతం ఇట్టే చెప్పేస్తారు. కానీ.. మంత్రులకు మాత్రం ఆ సోయి ఉండదు

తమను అధిష్ఠానం గుర్తించలేదు కానీ.. తమ సత్తా వేరే లెవల్ అన్నట్లుగా ఫీలయ్యే వారికి కాంగ్రెస్ లో కొదవ ఉండదు. ఈ కారణంతోనే.. అన్నీతానై అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించిన రేవంత్ రెడ్డిని.. ముఖ్యమంత్రిగా తమ మనసుల్లో అంగీకరించేందుకు చాలామంది మంత్రులకు దాదాపు రెండేళ్లు పట్టింది. ఇప్పటికి ఆయన మంత్రివర్గంలోని కొందరు ఆయన్ను సీఎంగా అందరి ముందు అంగీకరించినా.. మనసుల్లో మాత్రం అంత సీన్ లేదన్నట్లుగా భావిస్తారు. అదే విషయాన్ని తమ సన్నిహితులతో జరిగే అంతర్గత సమావేశాల్లో వ్యాఖ్యానిస్తూ ఉంటారు.ఇలాంటి వారందరికి తానేమిటన్నది నిరూపించుకునేందుకు రేవంత్ అస్సలు ప్రయత్నించరు. దాని కారణంగా లాభం కంటే నష్టమే ఎక్కువన్న విషయం ఆయనకు తెలుసు. అందుకే తనదైన టైం కోసం ఎదురుచూస్తుంటారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రెండున్నరేళ్లలో (దగ్గర దగ్గర) గడిచిన మూడు నాలుగు నెలలుగా ఆయన మాటలో మార్పు కనిపిస్తోంది. అందుకు నిదర్శనంగా మూడు రోజుల ముందు ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో భేటీ అయిన సందర్భంగా నేనే రాజు.. నేనే మంత్రి అంటూ ఓపెన్ గా చెప్పేసుకునే వరకు వెళ్లారు. దీనికి కారణం పార్టీలోనూ.. ప్రభుత్వంలోనూ తాను సాధించిన పట్టును ఆయన ఇప్పుడు చెప్పాలనుకుంటున్నారు.ఇదిలా ఉండగా.. సీఎం రేవంత్ కు పార్టీలో తన పట్టును మరింత పెంచుకునే అవకాశాన్ని మున్సిపల్ ఎన్నికల రూపంలో వచ్చిందని చెప్పాలి. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 36 స్థానాల్లో హంగ్ నెలకొంది. అయితే.. వీటిల్లో పార్టీల కలయికతో కొలిక్కి వచ్చేస్థానాలు కొన్ని ఉన్నాయి. ఏ పార్టీకి స్పష్టమైన బలం లేకుండా ఉన్న స్థానాలు 24 ఉన్నాయి. వీటిల్లో అత్యధికం కాంగ్రెస్ సొంతం కావాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన.

ఇందుకు తగ్గట్లే హంగ్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ వశం అయ్యేందుకు మంత్రులకు టార్గెట్ విధించారు సీఎం రేవంత్. తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయాన్ని వివరించటంతో పాటు.. ఇదంతా కలిసికట్టుగా అందరం పని చేయటంతోనే సాధ్యమంటూఎన్నికల గెలుపు క్రెడిట్ ను అందరికి పంచారు ముఖ్యమంత్రి రేవంత్. అదే సమయంలో హంగ్ మున్సిపాలిటీలు.. వాటిని సాధించేందుకు మంత్రుల వారీగా టార్గెట్లు ఇచ్చినట్లుగా చెబుతున్నారు. దీంతో.. పలువురు మంత్రులకు హంగ్ పరీక్షను ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్న పరిణామాల్ని చూస్తే.. సీఎం రేవంత్ తన పట్టును పెంచుకోవటానికి తగిన పరిస్థితులు ఒకటి తర్వాత ఒకటిగా జరుగుతున్న పరిస్థితి. తాను పదిన్నరేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని తరచూ చెప్పే సీఎం రేవంత్ కోరుకున్నట్లే.. ఇటీవల పరిణామాలు చోటు చేసుకుంటున్నాయా? అన్నదిప్పుడు చర్చగా మారింది.

తోక పార్టీగా గేలి చేసి.. ఇప్పుడు మద్దతుకు ఫోన్ చేసుడేంది కేటీఆర్?

హైదరాబాద్ పెన్ పవర్: అధికారంలో చేతిలో ఉన్నప్పుడు నోటి నుంచి వచ్చే మాటల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అతిశయాల్ని పలుకుతూ.. అహంకారాన్ని ప్రదర్శిస్తే జరిగే నష్టం ఎంత ఉంటుందన్న దానికి నిదర్శనంగా బీఆర్ఎస్ పార్టీ కనిపిస్తుంది. ఆ పార్టీకి చెందిన ముఖ్యనేతల పరిస్థితి రోజులు గడిచే కొద్దీ మరింత దారుణంగా మారుతోంది. రెండున్నరేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఓటమి తర్వాత నుంచి గులాబీ పార్టీ పరిస్థితి అంతకంతకూ దిగజారుతోంది. వాస్తవాల్ని గుర్తించలేని గుడ్డితనం ఆ పార్టీ అధినాయకత్వంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.అదే.. ఆ పార్టీకి శాపంగా మారింది. రోజులు గడుస్తున్న కొద్దీ పార్టీ బలం తగ్గుతూ వస్తోంది. తాజాగా విడుదలైన స్థానిక ఎన్నికల ఫలితాలు ఇందుకు నిదర్శనం. ఒకప్పుడు సీపీఐ పార్టీకి తోక పార్టీగా అభివర్ణించి.. ఆ పార్టీ నేతల్ని గంటల పాటు తన ఆఫీసు బయట వెయిట్ చేయించిన ఘన చరిత్ర కేసీఆర్ సొంతం. ముఖ్యమంత్రిగా తిరుగులేని అధికారం చేతిలో ఉన్న వేళ.. కమ్యునిస్టు పార్టీలతో ఆయన వ్యవహరించిన తీరును చూసి.. ఎంతైనా రాజకీయ పార్టీ. అలాంటి పార్టీ విషయంలో ఇంతటి అహంకారం అవసరమా? అన్న ప్రశ్న పలువురిలో వ్యక్తమైంది.అంతేకాదు.. వామపక్షాల ప్రస్తావన వచ్చినప్పుడు తోక పార్టీలుగా పేర్కొంటూ ఎటకారం కేసీఆర్ చేస్తే.. ఇప్పుడు ఆయన కొడుకు అందుకు మూల్యం చెల్లించాల్సి వస్తోంది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి బలంతో కొన్నిచోట్ల అధికారాన్ని షేర్ చేసుకునే వీలుంది. లేదంటే.. తమ మద్దతు వారికి ఇవ్వటం ద్వారా కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన స్థానిక సంస్థల్ని దక్కకుండా చేయొచ్చు. ఈ ఉద్దేశంతో కేటీఆర్ తనకు తానుగా సీపీఐ పార్టీ ముఖ్యనేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి.. అన్ కండీషనల్ మద్దతు ప్రకటించారు. తమ పార్టీ సీపీఐకు మద్దతుగా నిలుస్తుందన్నారు. ఇదంతా చూసినప్పుడు.. పరిస్థితులు బాగున్నప్పుడు తమకు మించిన మొనగాళ్లు మరెవరూ లేరన్నట్లుగా వ్యవహరించే తీరు.. కాలం కలిసి రాకపోతే.. కాళ్లు పట్టుకోవటానికి సిద్ధమయ్యే వ్యవహారశైలి కేటీఆర్ లో కనిపిస్తుందన్న మాట వినిపిస్తోంది. అందుకే.. నోరు మంచిదైతే ఊరు మంచిది అవుతుందని. ఇప్పటికైనా తన మాట విషయంలో కేటీఆర్ కాస్తంత ఆత్మవిమర్శ చేసుకుంటే మంచిది.

వరంగల్ హైవేపై ఇద్దరి మధ్య ఘర్షణ.. సిటీ బస్సు కింద పడి వ్యక్తికీ తీవ్ర గాయాలు..

హైదరాబాద్ పెన్ పవర్: మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారపల్లి వరంగల్ హైవే దగ్గర సిటీ బస్సు కింద పడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం (ఫిబ్రవరి 15) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. సికింద్రాబాద్ నుండి ఘట్కేసర్ వెళ్తున్న ౨+=ుజ ూ్రా 29 3193 నెంబర్ గల చెంగిచర్ల డిపో బస్సు నారపల్లి దగ్గరికి రాగానే ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు నారపల్లి దగ్గరికి చేరుకోగానే ఇద్దరు వ్యక్తులు ఘర్షణ పడుతూ వచ్చి ఒకతను బస్సు కింద పడటంతో అతని కాలు సగం వరకు తెగిపోయింది. ఈ ఘటనలో గాయపడ్డ వ్యక్తిని నాగోల్ కి చెందిన శ్రీనివాస్ గా గుర్తించారు పోలీసులు. వృత్తి రీత్యా డీసీఎం డ్రైవర్ అయిన శ్రీనివాస్ నారపల్లికి కిరాయి వచ్చిన క్రమంలో దారికి అడ్డంగా ఉన్న డ్రైవర్ ను పక్కు వెళ్ళమని అడగడంతో ఇద్దరి మధ్య గొడవ మొదలైంది. ఈ క్రమంలో వాగ్వాదం తీవ్రమై ఒకరినొకరు నెట్టుకున్నారు. దీంతో శ్రీనివాస్ అటుగా వస్తున్న సిటీ బస్సు కింద పడిపోయారు.బస్సు కిందపడటంతో శ్రీనివాస్ కాలు సగం వరకు తెగిపోయినట్లు తెలుస్తోంది. శ్రీనివాస్ ను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు స్థానికులు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

రేవంత్ ప్లానింగ్.. జూపల్లి యాక్షన్..
కాంగ్రెస్ చేతికి వడ్డేపల్లి

హైదరాబాద్ పెన్ పవర్: మున్సిపాలిటీలు.. మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాలు వెలువడిన వేళ అందరూ మాట్లాడుకున్న మున్సిపాలిటీ ఏదైనా ఉందంటే అది వడ్డేపల్లి మున్సిపాలిటీనే. ఈ ఎన్నికల ఫలితాల ముందు వరకు సదరు జిల్లా వారికి తప్పించి.. మిగిలిన వారికి పెద్దగా పరిచయం లేని వడ్డేపల్లి మున్సిపాలిటీ.. ఎన్నికల ఫలితం భిన్నంగా రావటంతో అందరి చూపు వడ్డేపల్లిపై పడింది. అదే సమయంలో.. అలాంటి పరిస్థితి ఎందుకు వచ్చింది? అధికార కాంగ్రెస్ కానీ.. విపక్ష బీఆర్ఎస్ కానీ అంత బలమైన నేతను ఎందుకు గుర్తించలేకపోయారు? తనతో సహా ఎనిమిది మంది గెలిచేలా చేసిన వడ్డేపల్లి శ్రీనివాసరావు ఎవరు? అతడి బ్యాక్ గ్రౌండ్ ఏమిటన్న దానిపై ఆసక్తి నెలకొంది. దీని కంటే ముందు ఆయన నాయకత్వంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తన సహచరులనుగెలిపించుకున్న ఆయన.. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ పరిణామం వెనుక చక్రం తిప్పారు మంత్రి జూపల్లి క్రిష్ణారావు. దీంతో.. ఎన్నికల వేళ జరిగిన తప్పును ఆయన వెంటనే సరిదిద్దుకున్నట్లైంది. తాజా పరిణామంతో వడ్డేపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ సొంతమైంది. మొత్తం 10 వార్డులు ఉన్న వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఎనిమిది మంది ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి గెలవగా.. ఒకరు అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి, మరొకరు బీఆర్ఎస్ నుంచి గెలిచారు. తాజాగా ఎనిమిది మంది కాంగ్రెస్ పార్టీలో చేరటం ద్వారా.. మొత్తం పది వార్డుల్లో తొమ్మిది కాంగ్రెస్ సొంతమైన పరిస్థితి. ఇంతకూ ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చింది? వడ్డేపల్లి శ్రీనివాసరావు అలియాస్ శ్రీనన్నను ప్రధాన పార్టీలు ఎందుకు మిస్ చేసుకున్నాయి? అన్నదిప్పుడు చర్చగా మారింది. శ్రీనన్న విషయానికి వస్తే అతను మాజీ జెడ్పీటీసీగా పని చేశారు. ఆయనకు అలంపూర్ నియోజకవర్గంలోనూ వడ్డేపల్లి మండలంతోనూ సుమారు నలభై ఏళ్ల అనుబంధం ఉంది. బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా వ్యవమరించిన ఆయన.. మున్సిపల్ ఎన్నికల్లో తన వర్గానికి చెందిన అభ్యర్థులకు టికెట్లు ఆశించారు. అందుకు అధినాయకత్వం అంగీకరించలేదు. దీంతో.. పార్టీలో తనకున్న పరిచయాలతో కవితను కలిసినట్లుగా చెబుతారు. అతడి బలం గురించి అవగాహన ఉన్న కవిత వెంటనే ఆయన్ను.. ఆయన మద్దతుదారులను ఒకటిగా చేసి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున పోటీ చేయించారన్నది ఒక వాదన. దీనికి భిన్నమైన వాదనలు వినిపిసతున్నాయి. సింహం గుర్తుపై పోటీ చేసిన పది మంది అభ్యర్థుల్లో ఎనిమిది మంది గెలుపొందటంతో రాష్ట్ర వ్యాప్తంగా అందరి చూపు వడ్డేపల్లి మీద పడింది. ఎన్నికల ఫలితం వెలువడిన వేళలో.. ఆయన గెలుపు వెనుక కవిత పాత్ర ఉందని ప్రచారం జరిగింది. అయితే.. తమ గెలుపులో కవిత పాత్ర లేదని తాము ఎవరి ఫోటోలు వాడుకోలేదని శ్రీనన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో.. తన సొంత బలంతోనే గెలిచినట్లుగా చెబుతున్న శ్రీనన్న తాజాగా మంత్రి జూపల్లి క్రిష్ణరావు సాయంతో ముఖ్యమంత్రి రేవంత్ ను కలిసి.. తనతో సహా తన వర్గాన్ని కాంగ్రెస్ లో కలిపేయటం ద్వారా వడ్డేపల్లి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీకి సొంతమయ్యేలా చేశాడు.

ఇంతకూ వడ్డేపల్లి శ్రీనివాసను ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ గుర్తించలేదు సరే. మరి కాంగ్రెస్ ఎందుకు గుర్తించలేదు? అన్నది మరో ప్రశ్న. ఈ అంశంపై మరింత స్పష్టత రావాలంటే.. వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఉమ్మడి మహబూబ్ నగర్, ప్రస్తుత జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వడ్డేపల్లి మున్సిపాలిటీ ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి గెలుపొందారు. ఆయనపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడారు గద్వాల సరిత తిరుపతయ్య. రేవంత్ ముఖ్యమంత్రి అయ్యాక గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ కాంగ్రెస్ లోకి రావటం.. ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన సరిత తిరుపతయ్య వర్గం గుర్రుగా ఉంది. బండ్ల రాకతో పార్టీలో తమకు ప్రాధాన్యత తగ్గుతుందన్న భావన ఎక్కువైంది. దీంతో.. గద్వాల నియోజకవర్గంలో రెండు బలమైన వర్గాలు కాంగ్రెస్ లో చోటు చేసుకున్నాయి. అందులో ఒకటి ఎమ్మెల్యే బండ్ల వర్గమైతే.. రెండోది సరిత తిరుపతయ్య వర్గం. వీరి వర్గపోరు పుణ్యమా అని వడ్డేపల్లి మున్సిపాలిటీలో బలమైన శ్రీనన్నను గుర్తించలేదు. చివరకు.. మున్సిపల్ ఎన్నికల్లో అనూహ్య విజయం తర్వాత శ్రీనన్న ఒక్కసారిగా వెలుగులోకి రావటమే కాదు.. అప్పటివరకు స్థానికంగా బలమైన నేతలుగా ఉన్న ఎమ్మెల్యే వర్గం.. సరిత వర్గానికి ధీటుగా ఎదిగిన పరిస్థితి. ఈ వాదనను బలం చేకూరేలా తాజా పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ వర్గ పోరును ఆదిలోనే పసిగట్టి ఒక కొలిక్కి తీసుకురావటంతో మంత్రి జూపల్లి ఫెయిల్ అయ్యారని చెప్పాలి. అయితే.. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం శ్రీనన్నను సంప్రదించి.. వారంతా కాంగ్రెస్ లో చేరేలా మాట్లాడి ఒప్పించి.. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ ను కలిసేలా చేసి.. వారిని పార్టీలో చేర్పించటం ద్వారా చేజారిన వడ్డేపల్లి మున్సిపాలిటీ తిరిగి కాంగ్రెస్ గూటికి చేరినట్లైంది. దీంతో.. తన తప్పును వాయువేగంతో మంత్రి జూపల్లి సరిదిద్దుకున్నట్లైంది. అదే సమయంలో వర్గపోరుతో సతమతమవుతున్న ఎమ్మెల్యే వర్గం.. సరిత వర్గానికి గుదిబండలా ఇప్పుడు శ్రీనన్న తెర మీదకు వచ్చారని చెబుతున్నారు. రానున్న రోజుల్లో ఇంకేం జరుగుతుందో చూడాలి.

స్థానిక సంస్థల హంగ్ లెక్కలు మామూలుగా లేవుగా?

హైదరాబాద్ పెన్ పవర్: మున్సిపల్ ఎన్నికల్లో అధిక్యత అధికార కాంగ్రెస్ పార్టీకి లభించినా.. ఇప్పుడో విచిత్రమైన పరిస్థితిని అధికార పార్టీతో పాటు మిగిలిన రాజకీయ పార్టీలు ఎదుర్కొంటున్నాయి. మొత్తం 36 మున్సిపాలిటీల్లో హంగ్ ఫలితాలు రావటంతో పాలక మండళ్ల ఏర్పాటు అంశం మూడు ముక్కలాటగా మారింది. నిత్యం కత్తులు దూసుకునే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఎవరో ఒకరితో సహకరించుకుంటే దాదాపు 15 మున్సిపాలిటీల్లో పాలకమండళ్లు కొలువు తీరే పరిస్థితి నెలకొనటం ఆసక్తికరంగా మారింది.

ఈ నేపథ్యంలో ఎవరు ఎవరితో ఎక్కడెక్కడ కలుస్తారన్నది ఇప్పుడు అసలు ప్రశ్నగా మారింది. ఒకవేళ అలాంటి పరిస్థితే లేకపోతే మరో మార్గమేంటి? అన్న ప్రశ్నకు సమాధానం రెడీగా ఉంది. అదే.. గోడదూకుళ్లను ప్రోత్సహించటం మినహా మరో మార్గం లేని పరిస్థితి. తాజాగా హంగ్ ఫలితాలు వచ్చిన మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోవాలంటే 15 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ మద్దతు తప్పనిసరి. లేదంటే.. ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్లను తమ పార్టీలోకి వచ్చేలా చేయటం కానీ చేయాలి. అలాంటి పరిస్థితి నెలకొన్న మున్సిపాలిటీలను చూస్తే..ఈ పదిహేను మున్సిపాలిటీల్లో కొన్నింటిలో అధికారాన్ని పంచుకునేలా బీఆర్ఎస్, బీజేపీలు నిర్ణయానికి వస్తే అధికారం ఆ రెండు పార్టీల చేతికి వచ్చేస్తుంది. ఇందుకు ఛైర్మన్ పదవిని ఒక పార్టీ.. వైస్ ఛైర్మన్ పదవిని మరో పార్టీ షేర్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే.. బీఆర్ఎస్ తో దోస్తీకి బీజేపీ సిద్ధంగా ఉందా? అన్నది ప్రశ్న. ఆ పార్టీని నమ్మకమైన మిత్రుడిగా చూసేందుకు కమలనాథులు సిద్ధంగా లేరన్న మాట వినిపిస్తోంది. మరోవైపు నిత్యం కత్తులు దూసుకునే పార్టీలు.. ఇప్పుడు రెండో పార్టీతో అధికారాన్నిషేర్ చేసుకుంటే జరిగే పొలిటికల్ డ్యామేజ్ మీద లెక్కలు వేసుకుంటున్న పరిస్థితి. అందుకే.. తమ ప్రత్యర్థి పార్టీతో అధికారాన్ని షేర్ చేసుకునే విషయంలో దూకుడు ప్రదర్శించటం లేదంటున్నారు. రాజకీయంగా ఏ రెండు పార్టీలు కలిసినా.. మూడో పార్టీకి రాజకీయంగా లబ్ధి చేకూరుతుందన్న ఆలోచన అన్ని పార్టీల్లోనూ ఉందని చెప్పాలి. దీంతో.. మూడు పార్టీలు వెనక్కి తగ్గుతున్న పరిస్థితి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అధికారికంగా ఒప్పందం కుదుర్చుకునే కన్నా.. లోగుట్టుగా అవగాహన కుదుర్చుకొని.. ఒక పార్టీ గెలుపు కోసం మరో పార్టీ గైర్హాజరు అయ్యే ఫార్ములాను ఫాలో అయ్యే వీలుందంటున్నారు. తమ ప్రత్యర్థి పార్టీల్లోని వారిని కొనేయటం ద్వారా మున్సిపాలిటీలను సొంతం చేసుకోవాలన్న ఆలోచనలోనూ ఉన్నట్లు చెబుతున్నారు. ఈ విషయంలో మాత్రం అధికార పార్టీగా ఉన్న కాంగ్రెస్ కే అడ్వాంటేజ్ ఉంటుందంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో హంగ్ నెలకొన్న మున్సిపాలిటీల్లో మరేం జరుగుతుందో సోమవారం నాటికి క్లారిటీ వచ్చేస్తుందని చెప్పాలి.

హైదరాబాద్ అఫ్జల్ గంజ్ లో పది కిలోల గంజాయి స్వాధీనం... ఇద్దరు అరెస్ట్..

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ లోని అఫ్జల్ గంజ్ లో భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఒడిశా నుంచి హైదరాబాద్ కు బస్సులో గంజాయి తీసుకొస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. హైదరాబాద్ లోని అఫ్జల్ గంజ్ లో బస్సులో గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నారు పోలీసులు. పక్కా సమాచారంతో ఆదివారం (ఫిబ్రవరి 15) ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీసులు పది కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒడిశా నుంచి హైదరాబాద్ కు బస్సులో గంజాయి తీసుకొస్తున్న ముఠాను పట్టుకున్నారు పోలీసులు. ఈ ముఠా వీ+దీూ దగ్గర గంజాయి అమ్మేందుకు ప్రయత్నించినట్లు గుర్తించామని.. ఒడిశాకు చెందిన ఆశిష్ శిఖర్దా, భీమా జాలిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు పోలీసులు. ఇదిలా ఉండగా.. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో సీఐ మడవి ప్రసాద్ ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు. మండలంలోని మర్కాగూడా గ్రామపంచాయతీ పరిధి నవాగూడకు చెందిన కొడప రమేశ్ అలియాస్ గంగు, కుమ్ర గంగారాంతో పాటు హర్కపూర్ పంచాయతీ పరిధి కోలాంగూడాకు చెందిన కుమ్ర కృష్ణ నవాగూడ ద

నుంచి బైక్‌పై గంజాయి సరఫరా చేస్తున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో ఇంద్రవెల్లిలోని శ్మశాన వాటిక ప్రాంతంలో పోలీసులు మాటువేశారు. సిబ్బందితో కలిసి ఎస్సై సాయన్న ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బైక్, రెండు ఫోన్లు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. నిందితులపై కేసు నమోదు చేసి, ఉట్నూర్ లోని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. గంజాయి సాగు చేయడం, అమ్మడం చట్టరీత్య నేరమన్నారు. సమావేశంలో ఎస్సై సాయన్న, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

జనసేనకు తెలంగాణలో తొలి జాడ..
చిన్న విజయం, పెద్ద సందేశం

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ రాజకీయ రంగస్థలంపై కొత్త అధ్యాయం మొదలైంది. ఆంధ్రప్రదేశ్‌లో బలమైన గుర్తింపు సాధించిన పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీకి తెలంగాణ గడ్డపై తొలి ఎన్నికల విజయం దక్కింది. సంఖ్యల పరంగా అది పెద్ద విజయమేమీ కాకపోవచ్చు. కానీ రాజకీయంగా అది ఒక సంకేతం. ఒక ఆరంభం.

రెండు స్థానాలు జనసేనకు..

తెలంగాణలో మొత్తం 2,998 స్థానాలున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జనసేన కేవలం 332 చోట్లే పోటీ చేసింది. ఆ పోటీలో ఒక కౌన్సిలర్, ఒక కార్పొరేటర్ స్థానాన్ని గెలుచుకోవడం పార్టీకి గణాంకాల కంటే భావోద్వేగపూరితమైన ఘట్టం. నేరేడుచర్ల మున్సిపాలిటీలో విజయలక్ష్మి గెలవగా, మంచిర్యాల కార్పొరేషన్‌లో సాగర్ విజయం సాధించారు. ఈ రెండు స్థానాలు ఇప్పుడు జనసేనకు తెలంగాణలో తొలి అడుగులుగా నిలిచాయి.'పార్టీ విజయ ప్రయాణం ఒక్క అడుగులతోనే మొదలవుతుంది' అంటూ పవన్ కళ్యాణ్ చేసిన ట్వీట్‌లో రాజకీయ పాఠం దాగి ఉంది. ఒక పార్టీ తన బలం ఎక్కడుందో తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, ఎక్కడ మొదలుపెట్టాలో నిర్ణయించుకోవడం అంతకంటే ముఖ్యమని ఆయన సూచించినట్టుంది. పెద్ద పెద్ద సభలు, భారీ హామీలు కంటే, ఒక స్థానిక సంస్థలో గెలుపు రాజకీయంగా పునాది వేయగలదన్న భావన ఇందులో కనిపిస్తోంది.

తెలంగాణలో గెలవడం సులువైన విషయం కాదు..

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటికే బలమైన ప్రాంతీయ, జాతీయ పార్టీల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఒక కొత్త పార్టీకి స్థానం సంపాదించుకోవడం సులువు కాదు. ముఖ్యంగా స్థానిక ఎన్నికల్లో వ్యక్తిగత ప్రభావం, కుల సమీకరణాలు, అభివృద్ధి హామీలు అన్నీ కలిసి ఒక సంక్లిష్ట సమీకరణంగా మారుతాయి. ఆ సమీకరణంలో జనసేనకు రెండు విజయాలు దక్కడం యాదృచ్ఛికం కాదు. అది ఒక ప్రయత్నానికి వచ్చిన ప్రతిఫలం.అయితే ఈ విజయాన్ని అతిశయంగా చూడాల్సిన అవసరం లేదు. తక్కువగా అంచనా వేయడం సరైంది కాదు. రాజకీయాల్లో ప్రతి అడుగు ఒక సందేశమే. తెలంగాణలో జనసేనకు ఉన్న మద్దతు పరిమితమైనదే కావచ్చు. కానీ ఆ పరిమితిని విస్తరించాలంటే స్థానిక స్థాయిలో పని చేయడం తప్ప మరో మార్గం లేదు. ఇప్పుడు గెలిచిన ప్రతినిధుల పనితీరు, ప్రజలతో మమేకం కావడం, అభివృద్ధి అంశాల్లో చురుకుదనం చూపడం.. ఇవే భవిష్యత్తు దిశను నిర్ణయిస్తాయి.

ఇది పార్టీకి ప్రత్యేక సందర్భం..

తెలంగాణలో జనసేన పుట్టుకే ఒక ప్రత్యేక సందర్భం. కానీ ఇప్పటి వరకు ఆ పార్టీకి ఇక్కడ స్పష్టమైన రాజకీయ పరిణతి కనిపించలేదు. ఈ రెండు విజయాలు ఆ ఆకృతికి మొదటి గీతలు గీసినట్టుగా చెప్పవచ్చు. ఒక కౌన్సిలర్, ఒక కార్పొరేటర్ స్థానాలు సంఖ్యలో చిన్నవే. కానీ రాజకీయంగా అవి పెద్ద సందేశం ఇస్తున్నాయి. ఒక పార్టీ తన ఉనికిని చాటుకునే తొలి ముద్రలు. పవన్ కళ్యాణ్‌కు ఇప్పుడు ఎదురున్న ప్రశ్న ఒక్కటే.. ఈ చిన్న అడుగును ఎలా పెద్ద ప్రయాణంగా మార్చాలి? అని తెలంగాణలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయగలరా? స్థానిక సమస్యలపై స్పష్టమైన వైఖరి తీసుకోగలరా? లేక ఈ విజయం కూడా ఒక వార్తగా ముగిసిపోతుందా?

తెలంగాణ గడ్డపై జనసేన వేసిన ఈ తొలి అడుగు ఎంత దూరం నడుస్తుందో కాలమే నిర్ణయించాలి. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం రాజకీయాల్లో స్థిరత్వం సాధించాలంటే, సంఖ్యల కంటే సహనం, వ్యూహం, ప్రజలతో అనుబంధం ముఖ్యం. ఇప్పుడు జనసేన ఆ పరీక్ష ఎదుర్కొంటోంది.

చుక్కలు చూపించిన పాలమూరులోని ఆ డివిజన్ రీకౌంటింగ్

హైదరాబాద్ పెన్ పవర్: మున్సిపాల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు.. ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం నుంచే వెలువడటం తెలిసిందే. అయితే.. ఒక వార్డుకు సంబంధించిన ఓట్ల లెక్కింపు అధికారులకు చుక్కలు కనిపించేలా చేశాయి. ఆ వార్డు ఓట్ల లెక్కింపులో చోటు చేసుకున్న పరిణామాలతో శనివారం తెల్లవారుజాము మూడు గంటల వరకూ సాగుతూనే ఉంది. చివరకు ఫలితం ఒక కొలిక్కి వచ్చినా.. ఓట్ల లెక్కింపు వేళ అధికారుల సహనానికి పరీక్షగా మారటమే కాదు.. బరిలో నిలిచిన అభ్యర్థులు ఆశ..నిరాశ మధ్య కొట్టుమిట్టాడే పరిస్థితి. చివరకు విజయం బీజేపీ అభ్యర్థికి వరించింది. ఇంతకూ ఆ వార్డు ఏంటి? ఇంతలా టెన్షన్ పుట్టించిన వైనం ఎందుకు చోటు చేసుకుంది? అన్న విషయంలోకి వెళితే..

పాలమూరు కార్పొరేషన్ పరిధిలో 53వ డివిజన్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపు అధికారులకు.. రాజకీయ నేతలకు పరీక్షగా మారింది. విజయం కాంగ్రెస్.. బీజేపీ మధ్య దోబూచులాడటం.. పరిస్థితి సున్నితంగా మారటంతో.. ప్రతి ఓటు ఎంతో విలువైనదిగా మారింది. ఇరువురు అభ్యర్థుల మధ్య ఒకే ఒక్క ఓటు తేడా రావటంతో విజయాన్ని తమ ఖాతాలోవేసుకునేందుకు ఇరువురు అభ్యర్థులు ప్రతి అంశాన్ని చాలా జాగ్రత్తగా చూసే పరిస్థితి.

తొలిసారి ఓట్ల లెక్కింపు పూర్తైన తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి రాఘవేందర్ ఒక్క ఓటు మెజార్టీతో బీజేపీ అభ్యర్థి రమేశ్ కుమార్ పై విజయం సాధించినట్లుగా తేల్చారు. రాఘవేందర్ కు 816 ఓట్లు రాగా.. రమేశ్ కుమార్ కు 815 ఓట్లు వచ్చినట్లుగా లెక్క కట్టారు. ఈ పరిస్థితుల్లో బీజేపీ అభ్యర్థి రీకౌంటింగ్ కు డిమాండ్ చేయగా.. అధికారులు చేయలేదు. దీంతో.. ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం కాంగ్రెస్.. బీజేపీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లను మాత్రమే లెక్కించారు. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థికి 2 ఓట్లు పెరిగాయి. దీంతో మొత్తంఓట్ల సంఖ్య 818కి చేరగా.. అనూహ్యంగా బీజేపీ అభ్యర్థికి నాలుగు ఓట్లు పెరిగాయి. దీంతో ఆయనకు వచ్చిన ఓట్ల సంఖ్య 819కి పెరిగింది.

అంటే.. రెండోసారి ఓట్ల లెక్కింపులో బీజేపీ అభ్యర్థికి ఒక ఓటు అధిక్యత వచ్చింది. దీంతో ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి రీకౌంటింగ్ కు డిమాండ్ చేశారు. కేవలం తమ ఇద్దరి ఓట్లే కాకుండా 53వ డివిజన్ లో పోటీలో ఉన్న అందరి అభ్యర్థుల ఓట్లను లెక్కించాలనిడిమాండ్ చేశారు. దీంతో అధికారులు నిబంధనలకు అనుగుణంగా ఇదే చివరి అవకాశమని.. ఫలితం ఎలా వచ్చినా అంగీకరించాలని స్పష్టం చేశారు. అందుకు ఇద్దరు అభ్యర్థులు ఒప్పుకున్నారు

దీంతో మూడోసారి కౌంటింగ్లో బీజేపీ అభ్యర్థికి 819 ఓట్లు.. కాంగ్రెస్ అభ్యర్థికి 818 ఓట్లు వచ్చాయి. చివరకు ఒక్క ఓటు తేడాతో బీజేపీ అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి మీద విజయం సాధించారు. ఈ నాటకీయ పరిణామాలతో శుక్రవారం ఉదయం మొదలైన ఓట్ల లెక్కింపు శనివారం తెల్లవారుజామున మూడు గంటల వరకు సాగింది. ఎట్టకేలకు ఓట్ల లెక్కింపు ముగించి.. బీజేపీ అభ్యర్థి రమేశ్ కుమార్ ఒక్క ఓటు మెజార్టీతో విజయం సాధించినట్లుగా అధికారులు ధ్రువీకరణ పత్రాన్ని అందజేయటం గంటల పాటు సాగిన టెన్షన్ తీరినట్లైంది.

మున్సిపల్ ఉద్యోగి 'తుక్కు' ప్లాన్.. ట్విస్ట్ ఇచ్చిన పోలీసులు

హైదరాబాద్ పెన్ పవర్: తుక్కే కదా అని తేలిగ్గా తీసుకుంటే.. జైలుకు పోవాల్సివస్తుందని హెచ్చరిస్తున్నారు పోలీసులు. వృథాగా వదిలేశారు.. ఎవరు పట్టించుకుంటారు అని లైట్ గా తీసుకుంటే పోలీసులు ఇచ్చే ట్విస్టులతో ఊచలు లెక్కపెట్టాల్సిన పరిస్థితి రావొచ్చని ఈ ఉదంతం వెల్లడిస్తోంది. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు 104 వాహనాల మాయం కేసు ఆసక్తికర మలుపుతిరిగింది. ఎవరు పట్టించుకుంటారులే.. తుప్పు పట్టిన బళ్లే కదా! అని మున్సిపల్ ఉద్యోగి ఒకరు మాస్టర్ ప్లాన్ వేశాడు. కానీ ఆ 'తుక్కు' లెక్కలు కాస్తా తేడా కొట్టడంతో, మున్సిపల్ ఉద్యోగి కటకటాల వెనక్కి వెళ్లాడు. రాయచోటి ఏరియా ఆస్పత్రి ఆవరణ నుంచి నాలుగు 104 వాహనాలు మాయమయ్యాయని ఇటీవల పత్రికల్లో కథనాలు వచ్చాయి. వాస్తవానికి ఈ వాహనాలు చాలా కాలంగా పనిచేయకపోవడంతో వృథాగా వదిలేశారు. అయితే ఇటీవల ఆసుపత్రి ఆవరణలో ట్రామాకేర్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గత ఏడాది ఆగస్టులోనే ఈ భవనాల నిర్మాణానికి మంత్రులు రాంప్రసాద్ రెడ్డి, సత్యకుమార్ భూమి పూజ చేశారు. పనులు ప్రారంభించేందుకు గాను 104 వాహనాలను అక్కడి నుంచి పక్కకు తరలించాల్సివచ్చిందని చెబుతున్నారు.

వైద్యఆరోగ్యశాఖ అధికారులకు చెప్పినా వాహనాలను తరలించేందుకు ముందుకు రాకపోవడంతో కాంట్రాక్టర్ మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో మున్సిపల్ పారిశుధ్య విభాగానికి సమాచారం ఇవ్వడంతో వాహనాలను డంపింగ్ యార్డుకు తరలించినట్లు చెబుతున్నారు. అక్కడ కూడా దాదాపు రెండు నెలలు వాహనాలు ఉన్నా ఎవరూ పట్టించుకోలేదని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆస్పత్రి నుంచి డంపింగ్ యార్డుకు వాహనాలను తరలించేందుకు అయ్యే ఖర్చులను రాబట్టుకునేందుకు గాను మున్సిపల్ ఉద్యోగి నరసింహులు 104 వాహనాలను తుక్కు కింద విక్రయించినట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై పత్రికల్లో వార్తలు రావడంతో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ చలపతిరావు దర్యాప్తు జరపగా, మున్సిపల్ ఉద్యోగి తుక్కు ప్లాన్ బయటపడిందని చెబుతున్నారు. దీంతో పోలీసులు ప్రభుత్వ ఆస్తులను దొంగిలించిన నేరం కింద మున్సిపల్ ఉద్యోగి నరసింహులు, అతడికి సహకరించిన మరో ఉద్యోగిపై కేసు నమోదు చేశారు. నరసింహులను అరెస్టు చేయగా, ఉద్యోగి శివప్రసాద్ పరారీలో ఉన్నాడు. ఇక వాహనాలు విక్రయించగా, రూ. 1.50 లక్షలు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి ఈ మొత్తాన్ని రికవరీ చేశారని సీఐ తెలిపారు.

జనసేనకు అలాంటి వారే కావాలి: పవన్

హైదరాబాద్ పెన్ పవర్: "జనసేన పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని.. తమ కోసం కాకుండా సమాజం కోసం.. ఈ దేశం కోసం నిలబడే వారే నాకు కావాలి." అని జనసేన పార్టీ అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కేవలం 150 మందితో ప్రారంభమైన జనసేన పార్టీలో.. ఇప్పుడు 14 లక్షల మంది ఉన్నారని తెలిపారు. రోజు రోజు కు పార్టీ అభివృద్ధి చెందుతోందని.. అదే సమయంలో భావజాలాన్ని కూడా అర్థం చేసుకునే నాయకులు ఎదగాలని ఆయన సూచించారు.

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ఆయన పార్టీ కేంద్ర కార్యాలయం (మంగళగిరి)లో పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన 2 కోట్ల రూపాయలను విరాళంగా ఇచ్చి.. జనసేన తొలి సభ్యత్వాన్ని తీసుకున్నారు. అనంతరం.. పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ది

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేదిశగా ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు."నాయకుడు ఉన్నాడు. అన్నీ ఆయనే చూసుకుంటాడు.. అనే పరిస్థితిని విడిచిపెట్టండి. మీ వంతుగా పార్టీకి ఏం చేశారు? ప్రజలకు ఏం చేశారు? అనే విషయాలను భేరీజు వేసుకుని ఆదిశగా అడుగులు వేయండి" అని పవన్ కోరారు. పార్టీలో తాను కూడా సాధారణ కార్యకర్తనేనని.. వ్యాఖ్యానించారు. అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.

పార్టీలో కొత్త పేర్లు..

జనసేనలో వివిధ విభాగాలకు సంబంధించి పనిచేస్తున్న కార్యకర్తలకు పవన్ కల్యాణ్ కొత్త పేర్లు సూచించారు.

1) ఉద్యమి: పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని.. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకునే వారిని 'ఉద్యమి'గా పిలుస్తారు.

2) సాధక్: జనసేన పోరాటానికి మరింత బలం అందించి, నవతరంలో ప్రేరణ కలిగించి, పార్టీ సభ్యత్వం నమోదు చేసేవారిని 'సాధక్'గా పిలుస్తారు.

3) ప్రదాత: పార్టీ చేస్తున్న ప్రజా, రాజకీయ పోరాటానికి సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధా సహాయ సహకారాలు అందించే వారిని 'ప్రదాత'గా పిలవ నున్నారు.

వలంటైన్స్ డేను నిషేధించిన దేశాలు.. కారణం ఇదే..

హైదరాబాద్ పెన్ పవర్: సనాతన ధర్మపు నేలైన భారతదేశంలో ఆధ్యాత్మిక చింతన, ధార్మిక నిష్ఠలు సామాజిక జీవనానికి పునాది. కుటుంబం, సంబంధాలు, పండుగలు అన్నీ సంప్రదాయంతో కలుపుకొని ఉంటాయి. ఒకప్పుడు 'వలంటైన్స్ డే' అనే పదం కూడా చాలా మందికి తెలియదు. పాశ్చాత్య సంస్కృతిలో భాగమైన ఈ రోజు, గ్లోబలైజేషన్, సోషల్ మీడియా, మార్కెటింగ్ ప్రభావంతో భారతీయ పట్టణ సంస్కృతిలోకి ప్రవేశించింది. అయినప్పటికీ, ఇది దేశవ్యాప్తంగా విస్తృతంగా జరుపుకునే పండుగగా మారలేదనేది వాస్తవం. కొన్ని నగరాల వరకే పరిమితమై ఉంది. ఈ నేపథ్యంలో మరో ఆసక్తికర అంశం ప్రపంచంలోని కొన్ని దేశాలు వలంటైన్స్ డేను అధికారికంగా లేదా ఆచరణలో నిషేధించడం. ముఖ్యంగా కఠిన మత నియమాలు అమలులో ఉన్న దేశాల్లో ఇది "సాంస్కృతిక దూరం" పేరుతో నియంత్రించబడింది.



సౌదీ అరేబియా..

సౌదీ అరేబియాలో ఇస్లామిక్ షరియా చట్టాల ప్రకారం పాశ్చాత్య సంస్కృతి ప్రభావాలను నియంత్రించే విధానం ఉంది. గతంలో వలంటైన్స్ డే సందర్భంగా గిఫ్టులు, ఎరుపు గులాబీలు విక్రయించడాన్ని కూడా నిలిపివేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇటీవలి సంవత్సరాల్లో కొన్ని పరిమిత సడలింపులు వచ్చినప్పటికీ, ఇది అధికారికంగా ప్రోత్సహించబడే పండుగ కాదు.

ఉజ్బెకిస్తాన్‌లో..

ఉజ్బెకిస్తాన్‌లో కూడా వలంటైన్స్ డేను ప్రోత్సహించరు. జాతీయ సంస్కృతి, సంప్రదాయాలకు విరుద్ధమని భావిస్తూ పాఠశాలలు, విద్యాసంస్థల్లో ఈ వేడుకలను నిరుత్సాహపరుస్తారు.

ఇండోనేషియా..

ఇండోనేషియాలోని కొన్ని ప్రావిన్సుల్లో మతపరమైన కారణాలతో వలంటైన్స్ డేను నిషేధించారు. యువతలో 'అనైతిక ప్రవర్తనకు దారితీస్తుంది' అన్న ఆందోళనలతో స్థానిక పరిపాలనలు కఠిన చర్యలు తీసుకున్న సందర్భాలున్నాయి.

ఇరాన్..

ఇరాన్‌లో పాశ్చాత్య సంస్కృతి ప్రభావాలను కట్టడి చేయడం ప్రభుత్వ విధానం. వలంటైన్స్ డేకు సంబంధించిన వస్తువుల అమ్మకాన్ని కొన్ని సందర్భాల్లో నియంత్రించారు. ప్రేమను వ్యక్తం చేసే పండుగల కంటే సంప్రదాయ ఇరానియన్ వేడుకలను ప్రోత్సహిస్తారు.

పాకిస్తాన్..

పాకిస్తాన్‌లో కోర్టు ఆదేశాలతో వలంటైన్స్ డేను బహిరంగంగా జరుపుకోవడాన్ని కొన్ని సంవత్సరాలు నిషేధించారు. ఇది ఇస్లామిక్ విలువలకు విరుద్ధమని అభిప్రాయపడ్డ మతపరమైన వర్గాల ఒత్తిడి కారణంగా జరిగింది.

మలేషియా

మలేషియాలో కూడా ముస్లిం యువత వలంటైన్స్ డే జరుపుకోవడం ఇస్లామిక్ బోధనలకు విరుద్ధమని మత సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి. కొన్ని ప్రాంతాల్లో నియంత్రణలు అమలయ్యాయి.

భారత్‌లో పరిస్థితి ఏమిటి?

భారతదేశంలో వలంటైన్స్ డేపై అభిప్రాయ భేదాలు ఉన్నాయి. కొందరు దీనిని ప్రేమను వ్యక్తపరచే సాధారణ సందర్భంగా చూస్తారు. మరికొందరు ఇది భారతీయ సంస్కృతికి సరిపడదని భావిస్తారు. అయితే భారత రాజ్యాంగం వ్యక్తిగత స్వేచ్ఛలకు ప్రాధాన్యం ఇస్తుంది. అందువల్ల ఇది పూర్తిగా నిషేధించబడలేదు.

ఇక్కడ ప్రధాన చర్చ సంస్కృతి వర్సెస్ స్వేచ్ఛ. ఒకవైపు సంప్రదాయ విలువలను కాపాడాలన్న భావన, మరోవైపు వ్యక్తిగత ఎంపికలకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన. గ్లోబల్ యుగంలో ఈ రెండు ధోరణుల మధ్య సమతుల్యం సాధించడమే సమాజానికి సవాలు. ప్రేమను వ్యక్తపరచడం ఏ ఒక్కరోజుకే పరిమితం కాదు. అదే సమయంలో సంస్కృతి పరిరక్షణ కూడా సమాజానికి అవసరం. చివరికి నిర్ణయం వ్యక్తిగతం మన విలువలు, మన విశ్వాసాలు, మన కుటుంబ సంప్రదాయాల ఆధారంగా తీసుకోవాల్సిందే.

ప్రయాణ భద్రతను కట్టుదిట్టం చేస్తున్న చైనా.. కారణం ఇదే..

హైదరాబాద్ పెన్ పవర్: వాహన రంగంలో సరికొత్త డిజైన్‌లకు, ఫ్యూచరిస్టిక్ ఫీచర్లకు కేంద్రంగా నిలుస్తున్న చైనా ఇప్పుడు ఒక కీలక నిర్ణయం తీసుకుంది. స్టైల్, టెక్నాలజీ, ట్రెండ్‌ల కంటే భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టమైన సంకేతం పంపింది. కొద్ది రోజుల క్రితమే ఫ్లష్ డోర్ హ్యాండిల్స్‌ను నిషేధించిన చైనా ప్రభుత్వం, ఇప్పుడు హాఫ్ స్టీరింగ్ (యోక్ స్టైల్ స్టీరింగ్)పై కూడా కఠిన నిర్ణయం తీసుకుంది. 2027, జనవరి 1 నుంచి ఈ కొత్త నియమాలు అమల్లోకి వస్తున్నాయి.

ఫ్లష్ డోర్ విషయంలో జాగ్రత్తలు..

ఇటీవలి సంవత్సరాల్లో ఎలక్ట్రిక్ వాహనాలు, హైఎండ్ కార్లలో ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, హాఫ్ స్టీరింగ్ వంటి ఫీచర్లు ఫ్యాషన్‌గా మారాయి. ఇవి వాహనానికి ఆధునిక రూపం ఇస్తాయని తయారీదారులు భావించారు. కానీ ప్రమాదాల సమయంలో ఇవే ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నాయనే ఆందోళన పెరిగింది. రోడ్డు ప్రమాదాల్లో ఫ్లష్ హ్యాండిల్స్ తలుపులు తెరుచుకోకుండా ఉండడం, రక్షణ సిబ్బందికి లోపలివారిని బయటకు తీసేందుకు ఇబ్బందులు కలిగించడం వంటి ఘటనలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే చైనా వాటిని బ్యాన్ చేసింది.

స్టీరింగ్ కూడా మార్చనుందా?

ఇప్పుడు హాఫ్ స్టీరింగ్ వ్యవస్థపై కూడా అదే విధమైన ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. అధికారిక పరిశోధనల ప్రకారం.., ప్రమాదాల్లో డ్రైవర్లకు తగిలే గాయాల్లో సుమారు 46 శాతం స్టీరింగ్ వ్యవస్థ కారణమని తేలింది. ముఖ్యంగా హాఫ్ స్టీరింగ్ డిజైన్ వల్ల ఢీకొన్న సమయంలో గాయాల తీవ్రత పెరుగుతోందని నివేదికలు సూచించాయి. స్టీరింగ్ పూర్తి వృత్తాకారంలో లేకపోవడం వల్ల ఎమర్జెన్సీ సందర్భాల్లో వాహన నియంత్రణలో సమస్యలు తలెత్తుతున్నాయని నిపుణులు గుర్తించారు.

వాహన పరిశ్రమకు హెచ్చరిక..

చైనా తీసుకున్న ఈ నిర్ణయం వాహన పరిశ్రమకు ఒక హెచ్చరిక లాంటిది. డిజైన్ ప్రయోగాలు చేసేటప్పుడు భద్రతను రెండో స్థానంలో పెట్టకూడదనే సందేశం ఇందులో దాగి ఉంది. మార్కెట్లో ఆకర్షణ కోసం తీసుకొచ్చిన ఫీచర్లు, రోడ్లపై ప్రమాదకరంగా మారితే ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాల్సిందే. చైనా అదే చేసింది. ఈ నిర్ణయం ప్రపంచ ఆటోమొబైల్ రంగంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎందుకంటే చైనా ప్రపంచంలో అతిపెద్ద వాహన మార్కెట్. అక్కడ అమల్లోకి వచ్చే నియమాలు ఇతర దేశాల తయారీదారులపై కూడా ఒత్తిడి తెస్తాయి. భవిష్యత్తులో ఇతర దేశాలు కూడా భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించే అవకాశం ఉంది.

స్పష్టమైన దిశను చూపుతున్న చైనా..

మొత్తానికి, చైనా తాజా నిర్ణయం భద్రత విషయంలో ఒక స్పష్టమైన దిశను చూపుతోంది. వాహనం ఎంత ఆధునికంగా ఉన్నా, ప్రయాణికుడి ప్రాణం కంటే గొప్పది కాదు. టెక్నాలజీ, స్టైల్, ఇన్నోవేషన్ అన్నీ భద్రత తర్వాతే. 2027 నుంచి అమల్లోకి రానున్న ఈ నియమాలు వాహన రంగంలో భద్రతకు కొత్త ప్రమాణాలను స్థాపించవచ్చు.

'ఆత్మీయ విందు' వెనుక అసలు ఫార్ములా ఇదే.. !

హైదరాబాద్ పెన్ పవర్: మంత్రి నారా లోకేష్ తన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ విందుకు శ్రీకారం చుట్టారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే రోజూ ఒక పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులతో ఆయన భేటీ అవుతున్నారు. ఇప్పటి వరకు మచిలీ పట్నం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలతోను, వారి కుటుంబాలతోనూ ఆయన భేటీ అయ్యారు. వారితో కలిసి విందు చేశారు.అయితే.. ఈ ఆత్మీయ విందుల వెనుక కేవలం కలిసి భోజనం చేయడం.. కబుర్లు చెప్పుకోవడమనే కాన్సెప్టు కాదు.. అత్యంత కీలకమైన ఫార్ములా వేరేగా ఉంది. కుటుంబాలకు కూడా పార్టీ తరఫున భరోసా కల్పించాల న్నదే ప్రధాన వ్యూహం. వాస్తవానికి ఇప్పటి వరకు ఏ పార్టీలోనూ ఈ తరహా కార్యక్రమం చేయలేదు. చివర కు టీడీపీలోనూ ఎమ్మెల్యేల కుటుంబాలను ఒక వేదికపై చేర్చి నిర్వహించిన కార్యక్రమం లేదు. కానీ, తొలి సారి ఇలాంటి ఆలోచన చేశారు. దీని వెనుక ప్రధానంగా రెండు రీజన్లు ఉన్నాయి.

1) నారా లోకేష్ అందరికీ పరిచయం కావడం: ఇప్పటి వరకు టీడీపీ తరఫున చంద్రబాబు అందరికీ సుపరిచితమే. నారా లోకేష్ కూడా అంతే. అయితే.. దీనికి భిన్నంగా మరింత ఆత్మీయంగా టీడీపీ నేతలు, వారి కుటుంబాలతో మేమేకం కావడం ద్వారా నారా లోకేష్‌ను పెద్దగా భావించే అవకాశం ఉంటుంది. ఇదేసమయంలో తమకు కీలక నాయకుడు పరిచయం అయ్యాడన్న సంతృప్తి కూడా ఆయా నేతల కుటుంబాల్లో ఉంటుంది. ఇది ఎన్నికల సమయానికి లోకేష్‌ను మరింత బలోపేతం చేస్తుంది.

2) అందుబాటులో ఉంటున్నామన్న భావన: తాను అందరికీ సులభంగా అందుబాటులో ఉంటున్నానన్న భావనను లోకేష్ కల్పించడం కూడా ఈ విందు సమావేశాలకు కీలకంగా మారింది. ముఖ్యమంత్రితో లేదా మంత్రులతో అపాయింట్‌మెంట్ దొరకడమే కష్టమైంది. ఇలాంటి సమయంలో లోకేష్ స్వయంగా ఎమ్మెల్యేల కుటుంబాలకు తన ఇంటి తలుపులు తీయడం ద్వారా వారిలో ప్రత్యేక మైన భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధం వల్ల, భవిష్యత్తులో రాజకీయంగా ఎటువంటి ఒడిదుడుకులు వచ్చినా ఆత్మీయతతో కూడిన ఐక్యత ఆ నాయకులను పార్టీతోనే ఉండేలా చేస్తుంది. ఇలా.. రెండు కీలక లక్ష్యాలతో నారా లోకేష్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పరిశీలకులు చెబుతున్నారు.

నీ కోవా బన్ తినాలని ఉంది.. వలీకి అండగా లోకేష్



హైదరాబాద్ పెన్ పవర్: మేడారం జాతర వేదికగా మొదలైన "కోవా బన్" వివాదం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనంగా మారింది. వ్యూస్ కోసం ఒక చిరు వ్యాపారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించిన యూట్యూబర్ల తీరుపై నెటిజన్లు భగ్గుమంటున్న వేళ ఏపీ మంత్రి నారా లోకేష్ ఈ ఘటనపై అత్యంత మానవీయంగా స్పందించారు. బాధిత వ్యాపారి వలీకి అండగా నిలుస్తూ లోకేష్ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.కర్నూలుకు చెందిన చిరు వ్యాపారి షేక్ షావలి పట్ల జరిగిన అవమానంపై నారా లోకేష్ ఎమోషనల్ అయ్యారు. "ప్రియమైన సోదరుడు వలీ.. మీరు ఎదుర్కొన్న ఈ పరిస్థితి నన్ను ఎంతగానో కలచివేసింది. మన తెలుగు సమాజం ఎల్లప్పుడూ సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావానికి ప్రతీక. ఇలాంటి విభజన రాజకీయాలకు, మతపరమైన వేధింపులకు ఇక్కడ చోటు లేదు. నేను త్వరలోనే మిమ్మల్ని కలుస్తాను.. మీరు తయారు చేసే ఫేమస్ కోవా బన్ రుచి చూడాలని ఎదురుచూస్తున్నాను." అని నారా లోకేష్ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ సంచలనమైంది. అందరినీ కదిలించేలా ఉంది.

అసలేం జరిగింది? వివాదం నేపథ్యమిదీ..

మేడారం జాతరలో కర్నూలు జిల్లాకు చెందిన వలీ, కేవలం 10 రూపాయలకే కోవా బన్ విక్రయిస్తూ తన జీవనోపాధి సాగిస్తున్నాడు. అయితే కొందరు యూట్యూబర్లు అతని స్టాల్ వద్దకు వెళ్లి నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేస్తూ మతం రంగు పులుముతూ ప్రశ్నలతో వేధించారు. ఇంగ్లీషులో మాట్లాడుతూ భయపెట్టడం, ఆధార్ కార్డు అడగడం, ఎక్స్‌పైరీ డేట్ గురించి నిలదీయడం వంటి చర్యలతో వలీని ఇబ్బంది పెట్టారు. తాను ఎంతో కష్టపడి స్వచ్ఛమైన కోవా బన్ తయారు చేస్తున్నానని, తక్కువ లాభానికే పేదలకు అమ్ముతున్నానని కన్నీటి పర్యంతమయ్యాడు. ఆ సమయంలో చుట్టుముట్టిన కొందరు వలీ బండిని, సరుకును కూడా ధ్వంసం చేయడంతో దాదాపు రూ. 1 లక్ష నష్టం వాటిల్లింది.

రాజకీయ పక్షాల సంఘీభావం

లోకేష్‌తో పాటు పలువురు టీడీపీ నేతలు కూడా వలీకి మద్దతు ప్రకటించారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ "ఆకలికి కులం ఉండదు.. ఆత్మగౌరవానికి మతం ఉండదు" అంటూ కష్టపడి పనిచేసే వ్యక్తిని వేధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇక నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కూడా వలీకి అండగా నిలుస్తూ, చిరు వ్యాపారుల పట్ల గౌరవం ఉండాలని పిలుపునిచ్చారు.

నెటిజన్ల పోరాటం.. మానవత్వానికి పట్టాభిషేకం

యూట్యూబర్లు వ్యూస్ కోసం ఒక సామాన్యుడి జీవితాన్ని రోడ్డున పడేయడంపై సోషల్ మీడియాలో యుద్ధం నడిచింది. "నిజాయితీగా బతికే వలీని వేధించడం తగదు" అని వేలాది మంది పోస్టులు పెట్టారు. ఈ ప్రజా మద్దతు ఫలితంగానే ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించింది.

మేడారం కోవా బన్ ఘటన డిజిటల్ మీడియా బాధ్యతపై కొత్త చర్చను రేకెత్తించింది. ఒక చిన్న వ్యాపారికి అండగా రాష్ట్ర కేబినెట్ మంత్రి నిలవడం, సామాజిక ఐక్యతకు నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలోనే వలీని కలిసి, అతను తయారు చేసే కోవా బన్‌ను లోకేష్ రుచి చూస్తారని సమాచారం.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

రూ. 100,రూ. 500 నోట్ల మార్పులపై..ఆర్బీఐ కీలక ప్రకటన

రూ. 100, రూ. 500 నోట్లపై వస్తున్న పుకార్లకు ఆర్బీఐ ఫుల్ స్టాప్ పెట్టింది. రూ.100,రూ.500 నోట్లలో మార్పులు తెస్తున్న ఆర్బీఐ పాత నోట్లను రద్దు చేయడం లేదని ప్రకటించింది. వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పింది. ఎప్పటిలాగే పాత నోట్లు చెల్లుబాటు అవుతాయని తెలిపింది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులు ఎక్కువగా ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ,చిరు వ్యాపారులకు నగదు చాలా ముఖ్యం. కరెన్సీలో రూ.100,రూ.500 నోట్లు ప్రస్తుతం మార్కెట్లో ఎక్కువగా వినియోగంలో ఉన్నాయి. మార్కెట్లో ఉన్న ఈ కరెన్సీ నోట్లు చాలా కాలంగా చెలామణిలో ఉండటంతో కొన్ని చినిగిపోవడం, రంగు పోవడం, ఫీచర్లు సరిగా కనిపించకపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. అలాగే నకిలీ నోట్లు చెలామణిలో ఉన్నాయి. ఈ క్రమంలో రూ. 100 నోట్లలో కొన్ని మార్పులు చేయాలని ఆర్బీఐ నిర్ణయించింది. పాత డిజైన్ లోనే ప్రింట్ లో నాణ్యత, ఇంకు ఎక్కువ కాలం ఉండటం, సెక్యూరిటీ థ్రెడ్ ను మరింత క్వాలిటీతో తేనున్నారు. కొత్త మార్పులతో నోట్లు అసలైనవా? నకిలీవా అని తెలుసుకోవడం ఈజీ అవుతుంది. రూ. 500 నోట్లలో స్వల్పంగా డిజైన్ లో స్వల్ప మార్పులు చేయనున్నారు. అంటే కలర్ మరింత స్పష్టంగా కనిపించేలా, మైక్రో ప్రింటింగ్ చేయనున్నారు. పాత,కొత్త నోట్లు ఏటీఎంలు,బ్యాంకులలో ఎలాంటి సమస్యలు లేకుండా పనిచేస్తాయి. ప్రజాసంక్షేమం , కరెన్సీ భద్రత కోసమే ఈ మార్పులు చేపట్టినట్లు ఆర్బీఐ తెలిపింది.

రూ. 100,రూ. 500 నోట్ల మార్పులపై..ఆర్బీఐ కీలక ప్రకటన

రూ. 100, రూ. 500 నోట్లపై వస్తున్న పుకార్లకు ఆర్బీఐ ఫుల్ స్టాప్ పెట్టింది. రూ.100,రూ.500 నోట్లలో మార్పులు తెస్తున్న ఆర్బీఐ పాత నోట్లను రద్దు చేయడం లేదని ప్రకటించింది. వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పింది. ఎప్పటిలాగే పాత నోట్లు చెల్లుబాటు అవుతాయని తెలిపింది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులు ఎక్కువగా ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ,చిరు వ్యాపారులకు నగదు చాలా ముఖ్యం. కరెన్సీలో రూ.100,రూ.500 నోట్లు ప్రస్తుతం మార్కెట్లో ఎక్కువగా వినియోగంలో ఉన్నాయి. మార్కెట్లో ఉన్న ఈ కరెన్సీ నోట్లు చాలా కాలంగా చెలామణిలో ఉండటంతో కొన్ని చినిగిపోవడం, రంగు పోవడం, ఫీచర్లు సరిగా కనిపించకపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. అలాగే నకిలీ నోట్లు చెలామణిలో ఉన్నాయి. ఈ క్రమంలో రూ. 100 నోట్లలో కొన్ని మార్పులు చేయాలని ఆర్బీఐ నిర్ణయించింది. పాత డిజైన్ లోనే ప్రింట్ లో నాణ్యత, ఇంకు ఎక్కువ కాలం ఉండటం, సెక్యూరిటీ థ్రెడ్ ను మరింత క్వాలిటీతో తేనున్నారు. కొత్త మార్పులతో నోట్లు అసలైనవా? నకిలీవా అని తెలుసుకోవడం ఈజీ అవుతుంది. రూ. 500 నోట్లలో స్వల్పంగా డిజైన్ లో స్వల్ప మార్పులు చేయనున్నారు. అంటే కలర్ మరింత స్పష్టంగా కనిపించేలా, మైక్రో ప్రింటింగ్ చేయనున్నారు. పాత,కొత్త నోట్లు ఏటీఎంలు,బ్యాంకులలో ఎలాంటి సమస్యలు లేకుండా పనిచేస్తాయి. ప్రజాసంక్షేమం , కరెన్సీ భద్రత కోసమే ఈ మార్పులు చేపట్టినట్లు ఆర్బీఐ తెలిపింది.

ఆటోమొబైల్ కంపెనీ ఎంజీ ప్లాంటులో.. బస్సుల తయారీ

ఆటోమొబైల్ కంపెనీ ఎంజీ గ్రూప్ జహీరాబాద్ ప్లాంట్‌లో బస్సుల తయారీని మొదలు పెడుతున్నట్టు ప్రకటించింది. ప్రస్తుతం ఇది బెల్గావ్ యూనిట్‌లో వాటిని ఉత్పత్తి చేస్తోంది. జహీరాబాద్ 30 ఏళ్లను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక వేడుకలో ఎంజీ గ్రూప్ సీఎండీ అనిల్ మోహన్ కామత్ పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మోహన్ వసంత్ కామత్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తన తండ్రి ఆశయాలను గుర్తు చేస్తూ భవిష్యత్ ప్రణాళికలను ప్రకటించారు. జహీరాబాద్ ప్లాంట్‌ను భారీ వాహన తయారీ కేంద్రంగా మార్చుతామని, కొత్త పెట్టుబడులతో ప్లాంట్‌ను ఆధునీకరించి స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తామని వెల్లడించారు. ఓఈఎంలు, ఎస్టీయూలకు రవాణా రంగంలో ఎంజీ గ్రూప్ ఒక నమ్మకమైన భాగస్వామిగా కొనసాగుతుందని అనిల్ ప్రకటించారు.

ఇల్లు చేతికొచ్చాకే ఈఎంఐ మొదలు.. అన్విత గ్రూపు కొత్త స్కీమ్

రియల్‌ఎస్టేట్ సంస్థ అన్విత గ్రూప్ 10/90 స్కీమ్ ప్రారంభించింది. కొనుగోలుదారులు ఫ్లాట్ ధరలో 10 శాతం ముందస్తుగా చెల్లించాలి. ఇల్లు చేతికి వచ్చాకే ఈఎంఐ మొదలవుతుంది. పస్తుతం హైదరాబాద్ కొల్లూరులో హై- నైన్, ఇవానా ప్రాజెక్టులతో పాటు మేడ్చల్‌లో పార్క్ సైడ్ విల్లాలు నిర్మిస్తున్నారు. విశాఖపట్నం, విజయవాడలోనూ కొత్త ప్రాజెక్టులు రానున్నాయి. హై- నైన్ అపార్టుమెంటులో 1.6 కిలోమీటర్ల స్కైవాక్ ఏర్పాటు చేస్తున్నామని సంస్థ ఎండీ అచ్యుత రావు తెలిపారు. 2029 నాటికి 11 వేల యూనిట్లు అందించడమే లక్ష్యమన్నారు.

నెలరోజులు సెల్‌ఫోన్ వాడకాన్ని మానేస్తే.. మీ జీవితంలో జరిగే ఆశ్చర్యకర మార్పులు!

ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సెల్ ఫోన్ లేకుండా ఏపని జరగదు. ఇది మనందరికి తెలుసు. వర్క్ నుంచి ఎంటర్ టైన్ మెంట్, చెల్లింపులు నుంచి లెక్కింపుల వరకు చాలా పనులు ఇప్పుడు మొబైల్ లోనే జరుగుతున్నాయి. చాలా మంది లేవగానే ఫోన్ పట్టకుండా ఉండలేరు. అలాగే నిద్ర పోయే ముందు కూడా సెల్ ఫోన్ చూడకుండా ఉండలేదు. అన్ లిమిటెడ్ ఇంటర్నెట్ తో అన్ లిమిటెడ్ బ్రౌజింగ్ రోజువారి దినచర్యలో ఓ భాగమై పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో మీరెప్పుడైన నెలరోజుల పాటు ఫోన్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేస్తే ఏం జరుగుతుందో ఆలోచించారా?..అది మీ శారీరక, మానసిక ఆరోగ్యం ఎలా ప్రభావం చూపుతుంది, వచ్చే మార్పులేంటో తెలుసుకుందాం..

సెల్ ఫోన్ ఒక నెలరోజులపాటు వాటకుండా ఉంటే అనేక లాభాలున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో చూద్దాం..
మానసిక ఒత్తిడి తగ్గుతుంది..
మన ఫోన్లు ఎదో ఒక మేసేజ్.. నోటిఫికేషన్లు, న్యూస్, వర్క్ అప్డేట్స్, సోషల్ మీడియా పోస్టులతో మనల్ని ముంచెత్తుతుంది. ఇవి మన ఆందోళన, మానసిక అలసటకు దారి తీస్తాయి. ఫోన్ చూడకుండా పక్కన పెడితే మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఒత్తిడి ఆందోళన చాలా వరకు తగ్గుతుందంటున్నారు ఆరోగ్య నిపుణులు.

మంచి నిద్ర..

మనం ఫోన్ చూస్తున్నపుడు వెలువడే నీలి కాంతి కిరణాలతో నిద్ర లేమి సమస్య వస్తుంది. రాత్రి పూట ఫోన్ వాడకం వల్ల ఈ కిరణాలు నిద్రకు చెడగొడతాయి. ఫోన్ వాడకం మానేస్తే..మన శరీరం పనితీరును రీసెట్ చేస్తుంది .మంచినిద్రను పొందవచ్చు.

కంటి ఆరోగ్యం..

అధికంగా ఫోన్ వాడితే కంటిపై ఒత్తిడికి దారి తీస్తుంది.దీనిని స్మార్ట్

ఫోన్ విజన్ సింద్రోమ్ అని పిలుస్తారు కండ్లు పొడిబారడం, చికాకు, వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఫోన్ నుంచి కొంతకాలం దూరంలో ఉంటే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది. తద్వారా కంటి అలసట తగ్గుతుంది. ఎక్కువ కాలం దృష్టి లోపాలు రాకుండా ఉంటాయి.

శారీరక శ్రమ..

నిరంతరం ఫోన్ చేతిలో ఉంటే పనేం చేస్తాం.. అందుకే శారీరక శ్రమ తగ్గుతుంది. స్క్రీన్ సమయాన్ని తగ్గిస్తే సహజంగానే చురుకైన జీవన శైలి పొందవచ్చు. ఆరోగ్యకరమైన బరువు, మొత్తం శరీర ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకోవచ్చు.

సామాజిక కార్యక్రమాల్లో..

సామాజిక చర్యలు ఎక్కువగా ఆన్ లైన్ లో జరుగుతున్నాయి. ఇది వాస్తవ జీవిత కనెక్టివిటీపై ప్రభావం చూపిస్తుంది. ఫోన్ వాడకం తగ్గిస్తే నేరుగా వ్యక్తులను కలవడం ద్వారా వీలు క లుగుతుంది. కుటుంబం,స్నేహితుల
తో ఎక్కువ సమయం గడపచ్చు. ఇవి డిజటల్ కమ్యూనికేషన్ కంటే ఎక్కువ భావోద్వేగ సంతృప్తిని ఇస్తాయి.
స్మార్ ఫోన్ వాడకం మన ఏకాగ్రతను దృష్టి మరల్చుతాయి. ఫోన్ వాడకం తగ్గిస్తే .. నోటిఫికేషన్లు, మేసేజ్ లనుంచి ఎలాంటి ఆటంకం ఉండదు. తద్వారా మీ ఏకాగ్రత మెరుగుపడుతుంది. నెల రోజుల పాటు ఫోన్ వాడకం తగ్గిస్తే వ్యక్తిగత , వృత్తిపరమైన యాక్టివిటీస్ పెరిగి మంచి ఫలితాలు వస్తాయి.
అందుకే ఇక నైనా సెల్ ఫోన్ అధికంగా వాడే వాళ్లు.. మొత్తం కాకకపోయిన తక్కువ స్క్రీన్ టైం కేటాయించి ఆరోగ్యంతో పాటు వ్యక్తిగత , వృత్తిపరమైన యాక్టివిటీస్ పెంచుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలను పొందండి.

ఈ మహాశివరాత్రికి లింగోద్భవకాలం ఎప్పుడు? దాని విశేషం ఏంటి?

సర్వ దినాల యందు శివారాధన చాలా విశేషమైనది సనాతన సంప్రదాయంలో ఈశ్వరునికి ఉన్న ప్రాధాన్యత చాలా ప్రత్యేకమైనది.

వంకాయ వంటి కూరయు
పంకజముఖి సీత వంటి భార్యామణియున్
శంకరుని వంటి దైవము
లంకాధిపు వైరి వంటి రాజును గలరే?

వంకాయ వంటి రుచికరమైన కూర, స్త్రీలలో సీతమ్మ వంటి పతివ్రతామణి, దేవుళ్లలో శంకరుడు (శివుడు), రాజులలో లంకాధిపు వైరి (రావణుని శత్రువైన రాముడు) వంటి రాజు – వీరందరూ ఎంతో శ్రేష్ఠులు, వారికి సాటి ఎవరూ లేరు. శివారాధన వలన తాపత్రయ నివృత్తి జరగడమే గాక మోక్ష సామ్రాజ్యసిద్ధి కలుగుతుందని శ్రుతి స్మృతి పురాణ వచనం, 'ఐశ్వర్యం ఈశ్వరాదిచ్ఛేత్' అష్ట విభూతులను సమస్త సంపదలను పరిపూర్ణంగా అందించే పూర్ణ దైవం మహాదేవుడు.

అలాంటి శుభంకరుడైన శంకరుడు లింగ రూపంగా ఆవిర్భవించి భక్త కోటిని అనుగ్రహించిన పరమ పుణ్య పవిత్ర దినమే మహాశివరాత్రి.

విధి విధాన పురస్సరంగా శ్రద్ధా భక్తులతో పరమేశ్వరుడిని ఆరాధించినా జన్మ చరితార్థం అవుతుంది అందుకే 'జన్మకో శివరాత్రి' అంటారు అటువంటి పవిత్ర శివరాత్రి నాడు రోజంతా శివారాధన శివనామస్మరణ చేయడం వల్ల పరిపూర్ణమైన శివానుగ్రహం కలుగుతుంది. మహాశివరాత్రి నాడు విశేషమైన సమయంగా లింగోద్భవ కాలాన్ని చెబుతారు. ఈ సమయం అర్ధరాత్రి వేళ కొంచెం అటు ఇటుగా ఒక్కొక్క సంవత్సరం ఒక్కోలా వస్తుంది. ఈ సంవత్సరం ఈ లింగోద్భవ కాలం రాత్రి 12 గంటల 27 నిమిషాల

48 సెకన్ల నుంచి 12 గంటల 34 నిమిషాల 12 సెకన్ల వరకు ఉంది. ఈ పరమ పవిత్రమైన సమయంలో లింగ రూపంలో ఉన్న పరమేశ్వరునికి అభిషేకం జరిపించడం ఎంతో ఉత్కృష్టమైనదని శివ మహాపురాణం శివ రహస్యాది గ్రంథాలు చెబుతున్నాయి. కారణాంతరములతో ఈ విధంగా ఆచరించలేని వారు యథాశక్తిగా పంచాక్షరి మంత్ర జపం చేసిన పంచభూతాత్మకుడైన పరమేశ్వరుని అనుగ్రహం లభిస్తుంది. మహాశివరాత్రి నాడు శివారాధన శివనామస్మరణతో పాటు

ఫాలే త్రిపుండ్రం యస్య
గళే రుద్రాక్ష మాలికా ।
వక్త్రే షడక్షరీ స్తోత్రం
సరుద్రో నాత్ర సంశయః॥

మహా శివరాత్రి నాడు నుదుట విభూతి రేఖలను ధరించి, కంఠ మాలగా రుద్రాక్షలను ధరించి, నాలుకకు తగిన పంచాక్షరీ మంత్రమని మణిదీపాన్ని వెలిగించి నిరంతరం శివనామ స్మరణ చేసిన వారు సాక్షాత్తూ పరమేశ్వరుని వంటి స్థితిని పొందుతారు అని శాస్త్ర వచనం.సూచన: ఈ జ్యోతిష సమాధానాలు కేవలం మీ అవగాహన, అవసరమైన ముందు జాగ్రత్త కోసమే. వాటికి ఈనాడు.నెట్ కానీ, ఈనాడు సంస్థ కానీ ఎలాంటి బాధ్యత వహించవు.

ఈ మహాశివరాత్రికి లింగోద్భవకాలం ఎప్పుడు? దాని విశేషం ఏంటి?

సర్వ దినాల యందు శివారాధన చాలా విశేషమైనది సనాతన సంప్రదాయంలో ఈశ్వరునికి ఉన్న ప్రాధాన్యత చాలా ప్రత్యేకమైనది.
వంకాయ వంటి కూరయు
పంకజముఖి సీత వంటి భార్యామణియున్
శంకరుని వంటి దైవము
లంకాధిపు వైరి వంటి రాజును గలరే?
వంకాయ వంటి రుచికరమైన కూర, స్త్రీలలో సీతమ్మ వంటి పతివ్రతామణి, దేవుళ్లలో శంకరుడు (శివుడు), రాజులలో లంకాధిపు వైరి (రావణుని శత్రువైన రాముడు) వంటి రాజు – వీరందరూ ఎంతో శ్రేష్ఠులు, వారికి సాటి ఎవరూ లేరు. శివారాధన వలన తాపత్రయ నివృత్తి జరగడమే గాక మోక్ష సామ్రాజ్యసిద్ధి కలుగుతుందని శ్రుతి స్మృతి పురాణ వచనం, 'ఐశ్వర్యం ఈశ్వరాదిచ్ఛేత్' అష్ట విభూతులను సమస్త సంపదలను పరిపూర్ణంగా అందించే పూర్ణ దైవం మహాదేవుడు.
అలాంటి శుభంకరుడైన శంకరుడు లింగ రూపంగా ఆవిర్భవించి భక్త కోటిని అనుగ్రహించిన పరమ పుణ్య పవిత్ర దినమే మహాశివరాత్రి.
విధి విధాన పురస్సరంగా శ్రద్ధా భక్తులతో పరమేశ్వరుడిని ఆరాధించినా జన్మ చరితార్థం అవుతుంది అందుకే 'జన్మకో శివరాత్రి' అంటారు అటువంటి పవిత్ర శివరాత్రి నాడు రోజంతా శివారాధన శివనామస్మరణ చేయడం వల్ల పరిపూర్ణమైన శివానుగ్రహం కలుగుతుంది. మహాశివరాత్రి నాడు విశేషమైన సమయంగా లింగోద్భవ కాలాన్ని చెబుతారు. ఈ సమయం అర్ధరాత్రి వేళ కొంచెం అటు ఇటుగా ఒక్కొక్క సంవత్సరం ఒక్కోలా వస్తుంది. ఈ సంవత్సరం ఈ లింగోద్భవ కాలం రాత్రి 12 గంటల 27 నిమిషాల 48 సెకన్ల నుంచి 12 గంటల 34 నిమిషాల 12 సెకన్ల వరకు ఉంది. ఈ పరమ పవిత్రమైన సమయంలో లింగ రూపంలో ఉన్న పరమేశ్వరునికి అభిషేకం జరిపించడం ఎంతో ఉత్కృష్టమైనదని శివ మహాపురాణం శివ రహస్యాది గ్రంథాలు చెబుతున్నాయి. కారణాంతరములతో ఈ విధంగా ఆచరించలేని వారు యథాశక్తిగా పంచాక్షరి మంత్ర జపం చేసిన పంచభూతాత్మకుడైన పరమేశ్వరుని అనుగ్రహం లభిస్తుంది. మహాశివరాత్రి నాడు శివారాధన శివనామస్మరణతో పాటు
ఫాలే త్రిపుండ్రం యస్య
గళే రుద్రాక్ష మాలికా ।
వక్త్రే షడక్షరీ స్తోత్రం
సరుద్రో నాత్ర సంశయః॥
మహా శివరాత్రి నాడు నుదుట విభూతి రేఖలను ధరించి, కంఠ మాలగా రుద్రాక్షలను ధరించి, నాలుకకు తగిన పంచాక్షరీ మంత్రమని మణిదీపాన్ని వెలిగించి నిరంతరం శివనామ స్మరణ చేసిన వారు సాక్షాత్తూ పరమేశ్వరుని వంటి స్థితిని పొందుతారు అని శాస్త్ర వచనం. సూచన: ఈ జ్యోతిష సమాధానాలు కేవలం మీ అవగాహన, అవసరమైన ముందు జాగ్రత్త కోసమే. వాటికి ఈనాడు.నెట్ కానీ, ఈనాడు సంస్థ కానీ ఎలాంటి బాధ్యత వహించవు.

చేప తల తింటే ఇన్ని లాభాలా..?

నాన్ వెజ్ ప్రియులు చేపలను ఇష్టంగా తింటారు..ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారం.. చేప తలకాయ కూర తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. విటమిన్ ఎ కళ్ళకు మేలు చేయగా, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి.. ఇంకా జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అంతేకాకుండా, చేప తలలోని గుణాలు రాళ్ల సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత సమాజంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగింది.. ఈ నేపథ్యంలో, చాలామంది మటన్, చికెన్ కంటే చేపలను తమ ఆహారంలో భాగం చేసుకోవడానికి ఇష్టపడుతున్నారు. డాక్టర్లు కూడా చేపల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారు. చేపలోని అన్ని భాగాలలో, చేప తలలు తినడం వల్ల మనకు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొంటున్నారు. పిల్లలు, వృద్ధులు అందరూ తప్పకుండా చేప తలకాయ కూరను తినాలని నిపుణులు సూచిస్తున్నారు. వాస్తవానికి నాన్‌వెజ్ ప్రియులు చేపలను ఇష్టంగా తింటారు.. వీటిలో ఎన్నో పోషకాలు దాగున్నాయి. అయితే, చేప తల తింటే మరిన్ని పోషకాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చేప తలలో మాంసం కంటే 2-3 రెట్లు ఎక్కువ ఖనిజాలు ఉంటాయి. అందుకే చేప తల తినాలని సూచిస్తున్నారు.

చేప తలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ం, ఐరన్, జింక్, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇది గుండె, మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇంకా రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. చేప తలలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది కళ్ళ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కంటిచూపును మెరుగుపరచడమే కాకుండా, ఇతర కంటి సంబంధిత సమస్యలను కూడా దూరం చేస్తుంది. అందుకే వారానికి కనీసం ఒకసారైనా చేప తలలను ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. తరచుగా మతిమరుపుతో బాధపడేవారికి చేప తలలు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి మెదడుకు చాలా ఉపయోగకరమైనవి. వీటివల్ల మెదడు పదునుగా మారి, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఈ రోజుల్లో చాలామంది కిడ్నీల్లో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. చేప తలలను తీసుకోవడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. చేప శరీరంలో రాళ్ల సమస్యను దూరం చేసే గుణాలు ఉన్నాయని వైద్య నిపుణులు వెల్లడించారు. కాబట్టి, చేప తలలను వృధా చేయకుండా, వాటిని మీ ఆరోగ్యానికి, మెదడుకు మేలు చేసే విధంగా ఉపయోగించుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు.

బరువు తగ్గేందుకు బ్రౌన్ బెడ్ తింటున్నారా?

చాలా మంది బరువు తగ్గడానికి రకరకాల పద్ధతులు ప్రయత్నిస్తుంటారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో బరువు పెరగడం పెద్ద సమస్యగా మారింది. చాలా మంది బరువు తగ్గడానికి ప్రయత్నిస్తారు. బరువు తగ్గడానికి ఆహారంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు చేసుకోవాలి. చాలా మంది బరువు తగ్గడానికి రకరకాల పద్ధతులు ప్రయత్నిస్తుంటారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో బరువు పెరగడం పెద్ద సమస్యగా మారింది. చాలా మంది బరువు తగ్గడానికి ప్రయత్నిస్తారు. బరువు తగ్గడానికి ఆహారంతోపాటు జీవనశైలిలో చాలా మార్పులు చేసుకోవాలి. అయితే తప్పుడు పద్ధతులు అనుసరిస్తే బరువు తగ్గడానికి బదులుగా మరింత పెరగడం జరుగుతుంది. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నప్పుడు చాలా మంది బ్రెడ్‌ను రోజువారీ ఆహారంలో చేర్చుకుంటారు. బ్రెడ్ తినడం వల్ల త్వరగా బరువు తగ్గవచ్చని చాలా మంది నమ్ముతారు. నిజానికి బరువు తగ్గించే ప్రయాణంలో బ్రౌన్ బ్రెడ్ తినడం అంత మంచిది కాదు. కాలక్రమేణా అధిక మొత్తంలో తీసుకుంటే ఆరోగ్య సమస్యలు వస్తాయి. వాపు, ఇన్సులిన్ నిరోధకత లేదా సున్నితమైన జీర్ణక్రియతో బాధపడుతున్న వారు బ్రౌన్ బ్రెడ్ తినడం మంచిది కాదు. మార్కెట్లో దొరికే బ్రెడ్ కృత్రిమ రంగులో తయారు చేసినవి. వీటిల్లో ఫైబర్‌కు బదులు శుద్ధి చేసిన గోధుమ పిండి (మైదా), తక్కువ మొత్తంలో గోధుమ పిండి, చక్కెర, ఉప్పు, నూనె, ఈస్ట్, ప్రిజర్వేటివ్స్, కారామెల్ రంగు కలగలిసి ఉంటాయి. ఏదైనా బ్రెడ్ బరువు పెరిగే అవకాశం ఉంది. అందువల్ల ప్రతిరోజూ బ్రౌన్ బ్రెడ్ తినే వారు జాగ్రత్తగా ఉండాలి. వీటితో బరువు తగ్గడానికి బదులు మరింత పెరుగుతారు.

డెలివరీ తర్వాత కాళ్ల వాపులా?

సాధారణంగా గర్భధారణ సమయంలో మహిళల శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి, అందులో కాళ్ల వాపులు రావడం సహజం. అయితే, ప్రసవం పూర్తయిన తర్వాత కూడా చాలా మంది మహిళల్లో ఈ వాపులు తగ్గకపోగా, మరికొందరికి కొత్తగా కనిపిస్తుంటాయి.డెలివరీ తర్వాత శరీరంలో పేరుకుపోయిన అదనపు ద్రవాలు బయటకు వెళ్లడానికి కొంత సమయం పడుతుంది. ఈ క్రమంలో వచ్చే వాపులను సరైన జాగ్రత్తలతో తగ్గించుకోవచ్చు, కానీ వీటిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాళ్ల వాపులు తగ్గాలంటే పడుకునేటప్పుడు లేదా కూర్చునేటప్పుడు కాళ్ల కింద మెత్తటి దిండ్లు ఉంచుకుని, గుండె స్థాయి కంటే కొంచెం ఎత్తులో ఉండేలా చూసుకోవాలి. ఎక్కువ సేపు ఒకే చోట కదలకుండా కూర్చోవడం లేదా నిలబడటం వల్ల రక్త ప్రసరణ మందగించి వాపులు పెరుగుతాయి, కాబట్టి అప్పుడప్పుడు చిన్నగా అడుగులు వేయడం మంచిది. అలాగే, సున్నితమైన మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి పేరుకుపోయిన ద్రవాలు కదులుతాయి. ఈ చిన్నపాటి జీవనశైలి మార్పులు వాపుల నుంచి ఉపశమనాన్ని కలిగిస్తాయి. ఆహారపు అలవాట్లు కూడా కాళ్ల వాపులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా ఆహారంలో ఉప్పు (సోడియం) వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలి, ఎందుకంటే ఎక్కువ ఉప్పు శరీరంలో నీటిని నిలిపి ఉంచి వాపులను పెంచుతుంది. దీనికి బదులుగా పొటాషియం ఎక్కువగా ఉండే అరటిపండ్లు, పాలకూర వంటి పదార్థాలను తీసుకోవడం వల్ల శరీరంలోని ద్రవాల సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల కణజాలం తిరిగి పుంజుకుని వాపులు త్వరగా తగ్గుముఖం పడతాయి. నీరు ఎక్కువగా తాగడం వల్ల కూడా శరీరంలోని అనవసర వ్యర్థాలు, అదనపు సోడియం బయటకు వెళ్లిపోతాయి. డెలివరీ తర్వాత వచ్చే ఈ వాపులు సాధారణంగా వారం లేదా పది రోజుల్లో తగ్గిపోవాలి. ఒకవేళ వాపులతో పాటు విపరీతమైన నొప్పి, ఎర్రబడటం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. సరైన జాగ్రత్తలు, పోషకాహారం తోడైతే ప్రసవానంతర సమస్యల నుండి త్వరగా కోలుకుని మాతృత్వాన్ని ఆనందించవచ్చు.

ఇల్లు శుభ్రం చేస్తున్నారా? అయితే ఇది పక్కా తెలుసుకోండి

మన ఇల్లు అద్దంలా మెరిసిపోవాలని, సువాసనలతో గుభాళించాలని రకరకాల క్లీనింగ్ స్ప్రేలు, కెమికల్స్ వాడుతుంటాం. కానీ ఆ తళతళలాడే మెరుపు వెనుక మీ ఊపిరితిత్తులను ఉక్కిరిబిక్కిరి చేసే ప్రమాదం దాగి ఉందని మీకు తెలుసా? మీరు వాడే ఫ్లోర్ క్లీనర్లు, ఎయిర్ ఫ్రెషనర్లు మీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని సైలెంట్‌గా దెబ్బతీస్తున్నాయని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇల్లు శుభ్రంగా ఉంటే మనసు ప్రశాంతంగా ఉంటుంది. కానీ.. మీరు ఇల్లు శుభ్రం చేయడానికి ఉపయోగిస్తున్న రసాయనాలు మీ ప్రాణాల మీదకు తెస్తున్నాయని మీకు తెలుసా? మనం వాడే ఫ్లోర్ క్లీనర్లు, స్ప్రేలు మన ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. మనం వాడే అనేక క్లీనింగ్ ప్రొడక్ట్స్‌లో ఘాటైన రసాయనాలు ఉంటాయి. ఇవి గాలిలో త్వరగా కలిసిపోతాయి. ముఖ్యంగా స్ప్రే క్లీనర్లను వాడినప్పుడు, వాటిలోని సూక్ష్మ కణాలు నేరుగా మన ఊపిరితిత్తుల్లోకి చేరి శ్వాసకోశ సమస్యలకు దారితీస్తాయి. పదే పదే వీటిని వాడటం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దీర్ఘకాలిక దగ్గు మరియు అలర్జీలు, ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. సాధారణంగా ఇంటి పనిలో మహిళలే ఎక్కువగా నిమగ్నమై ఉంటారు. రోజూ వాడే డిటర్జెంట్లు, సువాసన వచ్చే ఎయిర్ ఫ్రెషనర్లు, సోపుల ప్రభావానికి వారు ఎక్కువగా గురవుతారు. దీనివల్ల పురుషుల కంటే మహిళల ఊపిరితిత్తులు ఈ రసాయనాల వల్ల త్వరగా దెబ్బతినే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. శుభ్రత కోసం ఖరీదైన, ఘాటైన రసాయనాలే అక్కర్లేదు. మన వంటింట్లో దొరికే సహజ పదార్థాలతో కూడా ఇంటిని మెరిపించవచ్చు. వెనిగర్ నీరు: అద్దాలు, గ్లాస్ టేబుల్స్ శుభ్రం చేయడానికి ఇది బెస్ట్.వంట సోడా: మొండి మరకలను తొలగించడానికి ఉపయోగపడుతుంది.కాస్టిల్ సబ్బు: ఇది సహజసిద్ధమైనది, సురక్షితమైనది. హైడ్రోజన్ పెరాక్సైడ్: క్రిములను చంపడానికి దీనిని వాడవచ్చు. గాలి వెలుతురు: ఇల్లు శుభ్రం చేసేటప్పుడు కిటికీలు, తలుపులు తెరిచి ఉంచండి. మాస్క్ ధరించండి: ఘాటైన వాసనలు ఉన్నప్పుడు మాస్క్ వాడటం మంచిది. స్ప్రేలకు దూరం: వీలైనంత వరకు స్ప్రే బాటిల్స్‌కు బదులు, బకెట్ నీళ్లలో క్లీనర్ కలిపి వాడటం సురక్షితం. ఇల్లు శుభ్రంగా ఉండటం ఎంత ముఖ్యమో, మన శ్వాసకోశ ఆరోగ్యం అంతకంటే ముఖ్యం. ప్రకృతి సిద్ధమైన పద్ధతులను అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

పాన్‌పై నల్లటి మొండి మరకలు ఉన్నాయా?

వంట పాత్రలపై మొండి మరకలను తొలగించడానికి చాలా మంది మార్కెట్లో ఖరీదైన రసాయనాలను ఉపయోగిస్తారు లేదా గంటల తరబడి స్క్రబ్ చేస్తూ ఉంటారు.. దీనివల్ల వారి చేతులు నొప్పి పెడతాయి తప్ప మరకాలను పోగొట్టవు. వంటగదిలో రోజువారీ వంట కారణంగా వండే పాత్రలు జిడ్డుగా మారుతుంటాయి. వాటి మరకాలు పోగొట్టేందుకు సాధారణ సబ్బుతో శుభ్రం చేయడం అసాధ్యం. ఈ నల్లటి మరకలు పాత్రల అందాన్ని పాడుస్తాయి. ఈ మొండి మరకల కోసం రకరకాల ప్రయత్నాలు చేసినప్పటికీ అలాగే ఉంటాయి. ఈ మొండి మరకలను తొలగించడానికి చాలా మంది మార్కెట్లో ఖరీదైన రసాయనాలను ఉపయోగిస్తారు. గంటల తరబడి స్క్రబ్ చేస్తూ ఉంటారు.. దీనివల్ల వారి చేతులు నొప్పిగా ఉంటాయి తప్ప మరకలు పోవు. అయితే మీ వంటగదిలో కొన్ని పదార్థాలతోనే మీ వంట పాత్రలను తళతళ మెరిసేలా చేయవచ్చు. 1. బేకింగ్ సోడా, వెనిగర్ మిశ్రమం ఈ మరకలను తొలగించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. బేకింగ్ సోడా, వెనిగర్. డిష్ వెనుక భాగంలో ఉన్న మరకలపై సోడా బాగా చల్లండి. ఆ తర్వాత పైన తెల్ల వెనిగర్ పోయాలి. వెనిగర్, సోడా ప్రతిచర్య ద్వారా ఏర్పడే నురుగు మొండి మురికిని తొలగిస్తుంది. 15 నిమిషాల తర్వాత స్క్రబ్బర్‌తో సున్నితంగా రుద్దండి. 2. నిమ్మకాయ, ఉప్పు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. నిమ్మకాయను సగానికి కట్ చేసి దానికి ఉప్పును జోడించి రాయండి. ఇప్పుడు మరకాల ప్రదేశంలో రుద్దండి. నిమ్మకాయలోని ఆమ్లం, ఉప్పు ఘర్షణ నల్లదనాన్ని చాలా త్వరగా తొలగిస్తాయి.3. వేడి నీరు, డిటర్జెంట్ పౌడర్ కూడా మంచి ఫలితాలను ఇస్తాయి. ఒక గిన్నెలో మరిగే వేడి నీటిని తీసుకోండి. దానిలో కొంత డిటర్జెంట్ పౌడర్ లేదా వాషింగ్ పౌడర్ కలపండి. ఇప్పుడు పాన్ వెనుక భాగాన్ని లేదా వోక్‌ను ఆ నీటిలో 30 నిమిషాలు ముంచండి. వేడి నీరు డార్క్ లేయర్‌ను ఉబ్బి మృదువుగా చేస్తుంది. తర్వాత స్క్రబ్బర్‌తో తేలికగా రుద్దండి. దీంతో మీ పాన్ మెరిసిపోతుంది. 4. చింతపండు నీటి మాయాజాలం అంతా ఇంతా కాదు. చింతపండును వేడి నీటిలో నానబెట్టి మందపాటి పేస్ట్ లా తయారు చేయండి. దానిని పాన్ నల్లటి మరకాల భాగాలకు అప్లై చేసి 20 నిమిషాలు అలాగే ఉంచండి. చింతపండు పులుపుదనం పూతను వదులుతుంది. కొద్దిసేపటి తర్వాత దానిని రుద్ది కడిగేయండి. పాన్ మెరుస్తుంది. 5. అలాగే జిడ్డుగల మరకలను తొలగించడానికి డిష్ వాషింగ్ లిక్విడ్, బేకింగ్ సోడాను మందపాటి పేస్ట్‌గా తయారు చేయండి. ఈ పేస్ట్‌ను మరకపై పొరగా పూసి 15-20 నిమిషాలు వేచి ఉండండి. డిష్ వాషింగ్ లిక్విడ్ గ్రీజును తొలగించడానికి సహాయపడుతుంది. బేకింగ్ సోడా ముదురు రంగును తొలగిస్తుంది. ఈ మిశ్రమాన్ని ఉపయోగించడం వల్ల పాత వంటకాల మెరుపు వచ్చేస్తుంది. ఎటువంటి శ్రమ లేకుండా, తక్కువ సమయంలో మీ వంటలను శుభ్రంగా చేసుకోవచ్చు.

పిల్లల్లో ఒత్తిడి తగ్గాలంటే తల్లిదండ్రులు ఏం చేయాలి?

పరీక్షల సీజన్ అంటే ఇంట్లో టెన్షన్ వాతావరణం ఉంటుంది. విద్యార్థులకు మాత్రమే కాదు తల్లిదండ్రులకు కూడా అలర్ట్‌గా ఉంటారు. కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ సమయంలో పిల్లల మానసిక స్థిరత్వం చాలా ముఖ్యం. ఎందుకంటే మనస్సు ప్రశాంతంగా ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థులు బాగా గుర్తుంచుకుంటారు. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. పరీక్షల భయం చాలా వరకు తగ్గుతుంది. జర్నల్ ఆఫ్ అడోలసెంట్ హెల్త్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో తల్లిదండ్రుల అధిక అంచనాలు, ఇతరులతో పోల్చడం పిల్లలలో ఆందోళనను పెంచుతుందని తేలింది. ఇతరుల కంటే మెరుగ్గా చేయాలి అనే పోటీ, ఒత్తిడి పిల్లల మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం పరీక్షల సమయంలో పిల్లలకు సానుకూల ప్రోత్సాహాన్ని ఇవ్వడం చాలా ముఖ్యం. మరోవైపు, పరీక్షకు సిద్ధమవుతున్నప్పుడు సరైన దినచర్య, క్రమం తప్పకుండా విశ్రాంతి తీసుకోవడం కూడా అవసరమేనని జర్నల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ సైకాలజీ చెబుతోంది. తగినంత నిద్ర ఏకాగ్రతను పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. చాలా మందికి రాత్రిపూట ఆలస్యంగా చదువుకునే అలవాటు ఉంటుంది. ఇది పరీక్ష ఫలితాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. స్లీప్ మెడిసిన్ రివ్యూస్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. నిద్ర ప్రాముఖ్యతకు సంబంధించిన ఆధారాలు బలపడ్డాయి. డేటా ప్రకారం పిల్లలలో నిద్ర లేమి నిర్ణయం తీసుకోవడంలో ఆటంకం కలిగిస్తుంది. ఏకాగ్రతను తగ్గిస్తుంది. ఆందోళనను పెంచుతుంది. అందువల్ల పరీక్షల సమయంలో పిల్లలు 7-9 గంటలు తగినంత నిద్రపోవడం చాలా ముఖ్యం. ఒత్తిడిని తగ్గించడంలో మైండ్‌ఫుల్‌నెస్, శ్వాస వ్యాయామాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. క్రమం తప్పకుండా ధ్యానం, సుదీర్ఘ శ్వాస పద్ధతులు పిల్లలు ఒత్తిడిని తగ్గించడానికి, శ్రద్ధను మెరుగుపరచడానికి సహాయపడతాయని పరిశోధనలు చెబుతున్నాయి. తేలికపాటి వ్యాయామం, నడక, క్రీడలు ఆడటం వల్ల ఒత్తిడి హార్మోన్లు తగ్గుతాయి. మెదడు పనితీరు మెరుగుపడుతుందని పరిశోధకులు అంటున్నారు. న్యూట్రియంట్స్ జర్నల్‌లో జరిగిన ఒక అధ్యయనంలో పండ్లు, కూరగాయలు, గుడ్లు, ప్రోటీన్ వంటి పోషకమైన ఆహారాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయని, అదనపు చక్కెర, జంక్ ఫుడ్ మానసిక అస్థిరతను పెంచుతాయని కనుగొన్నారు. జర్నల్ ఆఫ్ చైల్డ్ సైకాలజీ అండ్ సైకియాట్రీ ప్రకారం కుటుంబ మద్దతు, సానుకూల వాతావరణం పిల్లలు పరీక్ష ఆందోళనను తగ్గించి మానసిక స్థిరత్వాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. పరీక్షకు ముందు పిల్లలను ప్రశాంతంగా ఉంచడం, ఒత్తిడి లేని వాతావరణాన్ని నిర్వహించడం, తగినంత నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చాలా ముఖ్యమైనవి.

ఈ ఒక్క పని చేయండి చాలు ఈ సమస్యలన్నీ ఖతం

మనం సాధారణంగా నిమ్మరసాన్ని చల్లని నీటిలోనో లేదా సోడాలోనో కలుపుకుని తాగుతాం. అయితే ఆయుర్వేదం, ఆధునిక వైద్యం ప్రకారం, ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో నిమ్మరసం పిండుకుని తాగడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. దీనిని శరీరానికి ఒక సంజీవనిలా పనిచేస్తుందని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు.. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారం తీసుకోవడం మంచిది.. అలాంటి ఆరోగ్యకరమైన విషయాల్లో ఈ అద్భుత పానీయం ఒకటి.. అదేంటో కాదు.. జస్ట్ 2 రూపాయలకు దొరికే నిమ్మకాయ.. అలాగే వేడి నీరు.. ప్రతిరోజూ ఉదయాన్నే వేడినీరు, నిమ్మరసం కలిపి తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మనం సాధారణంగా నిమ్మరసాన్ని చల్లని నీటిలోనో లేదా శీతల పానీయాలలోనో తాగుతాం. అయితే, ఆయుర్వేదం, ఆధునిక వైద్య నిపుణులు గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తాగమని సిఫార్సు చేస్తున్నారు. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక నిమ్మకాయను పూర్తిగా పిండుకొని తాగడం వల్ల అది మన శరీరానికి సంజీవనిలా పనిచేస్తుంది. డాక్టర్లు కూడా సిఫార్సు చేసే ఈ పానీయం వల్ల కలిగే తొమ్మిది అద్భుత ప్రయోజనాలు కలుగుతాయి. కొవ్వును కరిగిస్తుంది: మీరు బరువు తగ్గాలని చూస్తున్నట్లయితే, వేడి నిమ్మరసం ఉత్తమ పానీయం. నిమ్మరసంలోని ఔషధ గుణాలు శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వును కరిగించి, రక్త సరఫరాను మెరుగుపరుస్తాయి. దీనివల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. షుగర్ వ్యాధికి చెక్: మధుమేహం ఉన్నవారికి నిమ్మరసం ఎంతో మేలు చేస్తుంది. ఇది రక్తంలోని గ్లూకోస్ స్థాయిలను అదుపులో ఉంచి, షుగర్ లెవెల్స్ పెరగకుండా కాపాడుతుంది. వ్యర్థాల శుద్ధి: మనం పీల్చే గాలి, తినే ఆహారం ద్వారా శరీరంలోకి వెళ్ళే విష పదార్థాలను బయటకు పంపడంలో వేడి నిమ్మరసం అద్భుతంగా పనిచేస్తుంది. ఇది మీ శరీరాన్ని లోపల నుండి శుభ్రం చేస్తుంది. రోగనిరోధక శక్తి పెంపు: నిమ్మరసంలో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు సహజసిద్ధమైన

యాంటీబయాటిక్‌గా పనిచేస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకుంటుంది. కిడ్నీలో రాళ్ల నుంచి ఉపశమనం: నిమ్మరసం తాగడం వల్ల శరీరంలో పొటాషియం, సిట్రేట్ స్థాయిలు పెరుగుతాయి. ఇది కిడ్నీలో పేరుకుపోయిన రాళ్లను నెమ్మదిగా కరిగించడానికి సహాయపడుతుంది. గాల్ బ్లాడర్ రాళ్లకు పరిష్కారం: కేవలం కిడ్నీలే కాదు, గాల్ బ్లాడర్ అంటే పిత్తాశయంలో రాళ్ల వల్ల వచ్చే కడుపునొప్పిని తగ్గించడంలో కూడా ఈ పానీయం తోడ్పడుతుంది. జీర్ణ సమస్యలకు పరిష్కారం: గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలతో బాధపడేవారికి వేడి నిమ్మరసం ఒక వరం. ఇది జీర్ణ వ్యవస్థను చురుగ్గా ఉంచి, తిన్న ఆహారం త్వరగా అరిగేలా చేస్తుంది.మెరిసే చర్మం కోసం: చర్మంపై ముడతలు, మచ్చలు తగ్గి, చర్మం కోమలంగా, కాంతివంతంగా మారాలంటే నిమ్మరసం తాగాల్సిందే. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మంచి మెరుపునిస్తాయి. నొప్పులు ? వాపుల నుంచి ఉపశమనం: కీళ్లనొప్పులు, వాపులతో బాధపడేవారికి ఇది మంచి ఉపశమనాన్ని ఇస్తుంది. అలాగే ఫ్లూ జ్వరం, దగ్గు, జలుబు వంటి సమస్యల నుండి కూడా త్వరగా కోలుకునేలా చేస్తుంది. ఇలా.. ఒక గ్లాసు వేడి నిమ్మరసం మీ శరీరంలో ఎన్ని అద్భుతాలు చేస్తుంది.. ఖరీదైన మందుల కంటే మన ఇంట్లో దొరికే ఈ సహజమైన పానీయం ఎంతో మేలు చేస్తుంది. ఇంకెందుకు ఆలస్యం ఉదయాన్ని ఒక గ్లాసు వేడి నిమ్మరసంతో మీ రోజును ప్రారంభించండి. నిమ్మరసం తాగిన తర్వాత పళ్ళ ఎనామిల్ దెబ్బతినకుండా ఉండడానికి సాధారణ నీటితో నోటిని పుక్కలించడం మంచిది.

దానిమ్మ వీరికి విషంతో సమానం.. తిన్నారో ఈ సమస్యలు ఖాయం..

ప్రకృతి ప్రసాదించిన అద్భుత ఫలం దానిమ్మ అంటే ఎవరికి ఇష్టం ఉండదు.. మెరిసే ఎర్రటి గింజలు కేవలం రుచికరమే కాదు.. అంతులేని ఆరోగ్య రహస్యాల గనులు కూడా.. రోజూ ఒక దానిమ్మ పండు తింటే డాక్టరుతో పనే ఉండదని అందరూ అంటుంటారు.. కానీ అది అందరికీ నిజం కాదా..? అసలు దానిమ్మను ఎవరెవరు ముట్టకూడదు? ఎర్రటి రంగులో ముత్యాల్లా మెరిసే దానిమ్మ గింజలు కేవలం రుచికరమైనవి మాత్రమే కాదు.. అంతులేని ఆరోగ్య రహస్యాల గనులు. విటమిన్ సి, ఐరన్, యాంటీఆక్సిడెంట్ల కలయిక అయిన దానిమ్మను రోజూ తీసుకోవడం వల్ల మీ శరీరంలో జరిగే మార్పులు తెలిస్తే ఆశ్చర్యపోతారు. అయితే అందరికీ ఇది మేలు చేయదు. అసలు దానిమ్మ ఎవరికి లాభం..? దానిమ్మలోని పాలీఫెనాల్స్ కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇన్‌ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడుతుంది. ఇందులో యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు మెండుగా ఉన్నాయి. రక్తం గడ్డకట్టకుండా నిరోధించడంలో దానిమ్మ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇందులోని ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గ్యాస్, వాపు వంటి సమస్యలను తగ్గిస్తుంది. రక్తంలో హిమోగ్లోబిన్ పెరగాలంటే దానిమ్మ బెస్ట్ ఆప్షన్. ఐరన్ లోపంతో బాధపడేవారికి ఇది గొప్ప ఔషధం. ప్రోస్టేట్, రొమ్ము క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకునే శక్తి దీనికి ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. వయసు పెరగడం వల్ల వచ్చే ముడతలు, మచ్చలను దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు తగ్గిస్తాయి. చర్మం కాంతివంతంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. దానిమ్మ అందరికీ మంచిది కాకపోవచ్చు. ఈ కింది సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి లేదా డాక్టర్ సలహా తీసుకోవాలి.. తక్కువ రక్తపోటు: దానిమ్మ రక్తపోటును తగ్గిస్తుంది. కాబట్టి ఇప్పటికే లో బీపీ ఉన్నవారు దీనిని అధికంగా తీసుకోకూడదు. మందులు వాడుతున్న వారు: కొన్ని రకాల మందుల ప్రభావాన్ని దానిమ్మ మారుస్తుంది. ఏదైనా దీర్ఘకాలిక వ్యాధికి చికిత్స పొందుతున్న వారు జాగ్రత్త వహించాలి. అలెర్జీ: కొంతమందికి దానిమ్మ తింటే దురద, వాపు, వాంతులు అవుతాయి. అటువంటి వారు వెంటనే మానేయాలి. మధుమేహం: షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉన్నవారు దానిమ్మను పరిమితంగానే తీసుకోవాలి. కడుపు సమస్యలు: గ్యాస్ట్రిక్ లేదా అల్సర్ సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండటం మంచిది.

అధిక యూరిక్ యాసిడ్‌కు చెక్ పెట్టే బెస్ట్ ఫ్రూట్స్

ఈ మధ్య కాలంలో చాలా మంది హై యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. హై యూరిక్ యాసిడ్‌ను హైపర్ యూరిసెమియా అని కూడా పిలుస్తారు. ఈ సమస్య బారిన పడిన వారు కీళ్ల నొప్పులు, కిడ్నీ సమస్యలతో బాధపడుతుంటారు. రోజులు గడిచే కొద్దీ ఈ సమస్య అనేది తీవ్రతరం అవుతుంది. అందుకే ప్రారంభంలోనే ఈ సమస్యలకు చెక్ పెట్టాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా లైఫ్ స్టై?ల్ ఛేంజ్.. కొన్ని రకాల పండ్లు తీసుకోవడం వలన అధిక యూరిక్ యాసిడ్‌ను తగ్గించుకోవచ్చునంట.బెర్రీస్ : బెర్రీస్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ముఖ్యంగా వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి, పాలీ ఫెనాల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందువలన వీటిని మీరు మీ డైట్‌లో చేర్చుకోవడం వలన ఇవి సహజంగానే మీ శరీరంలోని అదనపు యూరిక్ యాసిడ్ తగ్గించడానికి ఉపయోగపడతాయి. ముఖ్యంగా బెర్రీస్‌లలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వలన ఇవి మూత్రం ద్వారా విషయాన్ని బయటకు పంపిస్తాయి. అందువలన తప్పకుండా వీటిని డైట్‌లో చేర్చుకోవాలంట. సిట్రస్ పండ్లు : సిట్రస్ జాతికి చెందిన పండ్లు యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. అందువలన నిమ్మ, నారిజ పండ్లను డైట్‌లో చేర్చుకోవడం వలన ఇవి మూత్ర పిండాల పనితీరును మెరుగు పరిచి, సహజంగానే శరీరంలోని యూరిక్ యాసిడ్‌ను తగ్గించడానికి ఉపయోగపడుతాయి. ముఖ్యంగా ఉదయాన్నే పరగడుపున నిమ్మకాయ నీరు తాగడం లేదా, మధ్యాహ్నం లంచ్ తర్వాత నారింజ పండ్లు తినడం వలన అదనపు ప్రయోజనం చేకూరుతుంది.

అరటి పండ్లు : అరటి పండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. అంతే కాకుండా చాలా మంది వీటిని ఎంతో ఇష్టంగా తింటారు. అయితే ప్రతి రోజూ ఒక అరటి పండు తినడం వలన శక్తి లభించడమే కాకుండా శరీరంలోని అధిక యూరిక్ యాసిడ్ కూడా తగ్గుతుందంట. అరటిలో పొటాషియం ఎక్కువగా ఉండటం వలన ఇది మూత్రపిండాల పనితీరును మెరుగు పరుస్తుంది, అలాగే ఇందులోని ప్యూరిన్, యూరిక్ యాసిడ్ విచ్ఛిన్నం అయ్యేలా చేస్తుంది.చెర్రీస్ : చెర్రీస్ చాలా రుచిగా ఉండటమే కాకుండా ఇవి ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ముఖ్యంగా అధిక యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలో ఆంథోసైనన్‌లు పుష్కలంగా ఉండటం వలన ఇది కీళ్ల నొప్పుల, కాళ్ల వాపులు వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. అలాగే, అదనపు యూరిక్ యాసిడ్‌ను తగ్గిస్తుంది. పైనాపిల్ :పైనాపిల్‌లో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది సహజ శోథ లక్షణాలు కలిగి ఉంటుంది. అందువలన అధిక యూరిక్ యాసిడ్‌తో బాధపడే వారు వీటిని ఆహారంలో చేర్చుకోవడం వలన కీళ్ల నొప్పుల వంటి సమస్యలు తగ్గిపోతాయి. అదే విధంగా, ఇవి మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా మంచిది.

గుమ్మడికాయ గింజలు 30 రోజులు తిన్నారంటే..

ఈ చిన్న గింజలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వాటిని ప్రతిరోజూ సరైనమోతాదులో ఒక నెల పాటు తీసుకోవడం వల్ల మీ శరీరంపై సానుకూల ప్రభావం ఉంటుంది. ఒక నెల పాటు ప్రతిరోజూ గుమ్మడికాయ గింజలు తీసుకోవడం వల్ల మీ ఆరోగ్యం మ్యాజిక్ చేసినట్టుగా మెరుగుపడుతుంది. మీరు మీ రోగనిరోధక శక్తిని పెంచుకోవాలనుకున్నా, బరువు తగ్గాలనుకున్నా, లేదా మీ గుండె, ఎముకలను బలోపేతం చేయాలనుకున్నా, ఈ చిన్న సూపర్‌ఫుడ్ మీ ఆరోగ్యానికి ఒక వరం. కాబట్టి, ఈరోజే గుమ్మడికాయ గింజలను మీ ఆహారంలో చేర్చుకోవడం ప్రారంభించండి. వాటి అద్భుతమైన ప్రయోజనాలను అనుభవించండి. గుమ్మడికాయ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. కడుపు శుభ్రంగా ఉంటుంది. ఈ విత్తనాలలో ఒమేగా-3, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. గుమ్మడికాయ గింజల్లో జింక్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని రోజూ తీసుకోవడం వల్ల జలుబు, ఇతర ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. గుమ్మడికాయ గింజలు ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలను కలిగి ఉంటాయి. ఇవి మిమ్మల్ని రోజంతా శక్తివంతం చేస్తాయి. వీటిని అల్పాహారంగా లేదా చిరుతిండిగా తినడం వల్ల అలసటను దూరం చేసుకోవచ్చు. గుమ్మడికాయ గింజలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. వాటిలో ఇన్సులిన్ స్థాయిలను మెరుగుపరిచే, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించే సమ్మేళనాలు ఉంటాయి. ఈ విత్తనాలలో లభించే విటమిన్ ఇ, జింక్, ఆరోగ్యకరమైన కొవ్వులు మీ చర్మాన్ని ప్రకాశవంతంగా, మీ జుట్టును బలంగా ఉంచడంలో సహాయపడతాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. గుమ్మడికాయ గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది మెలటోనిన్ అనే హార్మోన్‌ను పెంచుతుంది. మంచి నిద్రకు ఈ హార్మోన్ చాలా అవసరం. మీరు నిద్ర సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, ప్రతిరోజూ గుమ్మడికాయ గింజలను తినడాన్ని పరిగణించండి. గుమ్మడికాయ గింజలు కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం మంచి మూలం. ఈ మూలకాలు ఎముకలను బలోపేతం చేయడానికి, ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడతాయి. మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే, గుమ్మడికాయ గింజలు ఒక గొప్ప చిరుతిండి కావచ్చు. వాటిలో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆకలిని నియంత్రించడంలో, అతిగా తినకుండా నిరోధించడంలో సహాయపడతాయి.

చియా సీడ్స్, బీట్‌రూట్ జ్యూస్ శరీరంలో జరిగే మ్యాజిక్

బీట్‌రూట్, చియా విత్తనాల నీరు సమగ్ర ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది గుండె, మెదడు, చర్మం, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి, శరీరానికి శక్తిని అందించడానికి, హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడుతుంది. విటమిన్ బి9, విటమిన్ సి, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్న ఈ పానీయం ఫిట్‌నెస్, జీవశక్తిని పెంచుతుంది. బీట్‌రూట్, చియా విత్తనాలతో తయారుచేసిన నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది గుండె, మెదడు, చర్మం, జీర్ణక్రియకు మంచిది. బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. మీరు ఫిట్‌గా మరియు శక్తివంతంగా ఉండాలనుకుంటే, ఈ ఆరోగ్యకరమైన పానీయాన్ని మీ ఆహారంలో చేర్చుకోండి. బీట్‌రూట్, చియా విత్తనాల నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. ఇందులో విటమిన్ బి9 (ఫోలేట్), విటమిన్ సి, ఐరన్, పొటాషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. బీట్‌రూట్‌లో నైట్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్త నాళాలను మెరుగుపరచడం ద్వారా, రక్త ప్రవాహాన్ని పెంచడం ద్వారా రక్తపోటును సాధారణీకరించడంలో సహాయపడతాయి. చియా గింజలు, బీట్‌రూట్ రసం తీసుకోవడం వల్ల శక్తి పెరుగుతుంది. మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బీట్‌రూట్‌లో నైట్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తాయి. దీనిని తీసుకోవడం వల్ల స్టామినా పెరుగుతుంది. బలహీనత, అలసట తొలగిపోతాయి. చియా

గింజలు అధిక ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థం కారణంగా శక్తిని సజావుగా విడుదల చేస్తాయి. మరోవైపు, చియా విత్తనాలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి వాపును నియంత్రిస్తాయి. ఇది ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బ్రెయిన్ ఫంక్షన్ మెరుగుపడి మెమరీ పెరుగుతుంది. శరీరం ఎప్పుడూ హైడ్రేట్ గా ఉంటుంది.. అందమైన చర్మం, జుట్టు అందిస్తుంది. రక్తం పెరుగుదలకు సహాయపడుతుంది..చియా గింజలు, బీట్‌రూట్ రసం ప్రతిరోజూ తీసుకోవడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. బీట్‌రూట్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, బీటాలైన్‌లు ఆక్సీకరణ ఒత్తిడిని నియంత్రించడంలో, చర్మపు మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీనిని తీసుకోవడం వల్ల రంగు మెరుగుపడుతుంది. కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండే చియా గింజలు చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. చర్మంలో స్థితిస్థాపకతను కాపాడుకోవడంలో సహాయపడతాయి. బీట్‌రూట్ కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో, కాలేయం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, బీటైన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

పాకిస్థాన్‌ను మట్టికరిపించిన భారత్...
వరల్డ్ కప్ సూపర్-8లోకి గ్రాండ్ ఎంట్రీ

టీ20 ప్రపంచకప్‌లో పాక్‌పై భారత్ ఘన విజయం

61 పరుగుల భారీ తేడాతో చిత్తుగా ఓడించిన టీమిండియా

భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన ఇషాన్ కిషన్ (77)

వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్.. సూపర్-8లోకి ప్రవేశం

భారత బౌలర్ల ధాటికి 114 పరుగులకే కుప్పకూలిన పాకిస్థాన్

హైదరాబాద్ పెన్ పవర్: టీ20 ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో టీమిండియా అద్భుత విజయాన్ని అందుకుంది. తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 61 పరుగుల భారీ తేడాతో మట్టికరిపించింది. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఈరోజు జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఈ విజయంతో గ్రూప్-ఏలో వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ కొట్టింది. తద్వారా టోర్నమెంట్‌లో సూపర్-8 దశకు అధికారికంగా అర్హత సాధించింది.176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ ఆది నుంచే తడబడింది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు పాక్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా ఆరంభంలోనే వికెట్లు తీసి పాక్‌ను కోలుకోలేని దెబ్బతీశారు. ఒక దశలో 13 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఉస్మాన్ ఖాన్ (44) ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. అయితే, అతడు ఔటైన తర్వాత పాక్ ఇన్నింగ్స్ పేకమేడలా కూలిపోయింది. భారత బౌలర్లు మూకుమ్మడిగా రాణించడంతో పాకిస్థాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే ఆలౌట్ అయింది. హార్దిక్, బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా రెండు వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్, తిలక్ వర్మ చెరో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో భారత్ గ్రూప్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. అభిషేక్ శర్మ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్ పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కేవలం 40 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 77 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అతనికి తిలక్ వర్మ (25), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (32) నుంచి మంచి సహకారం లభించింది. అయితే, మిడిల్ ఓవర్లలో హార్దిక్ పాండ్య (0) విఫలమవడంతో స్కోరు వేగం తగ్గింది. చివర్లో శివమ్ దూబే (17 బంతుల్లో 27), రింకు సింగ్ (4 బంతుల్లో 11) వేగంగా ఆడటంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగుల గౌరవప్రదమైన స్కోరు సాధించింది. పాక్ బౌలర్లలో సైమ్ అయూబ్ 3 వికెట్లు పడగొట్టాడు.

ఇక, భారత్ గ్రూప్-ఏలో తన చివరి లీగ్ మ్యాచ్ ను నెదర్లాండ్స్ తో ఈ నెల 18న అహ్మదాబాద్ లో ఆడనుంది.

నేపాల్‌పై గెలిచి... దర్జాగా సూపర్-8 లోకి ప్రవేశించిన వెస్టిండీస్

- **టీ20 ప్రపంచకప్‌లో నేపాల్‌పై వెస్టిండీస్ 9 వికెట్ల తేడాతో భారీ విజయం**
- **ఈ విజయంతో గ్రూప్-సి నుంచి సూపర్ 8 దశకు అర్హత సాధించిన విండీస్**
- **అజేయ హాఫ్ సెంచరీతో రాణించిన షాయ్ హోప్, హెట్‌మెయర్ మెరుపు ఇన్నింగ్స్**
- **బౌలింగ్‌లో 4 వికెట్లతో నేపాల్‌ను దెబ్బతీసిన జాసన్ హోల్డర్**
- **ఈ ఓటమితో టోర్నీ నుంచి అధికారికంగా నిష్క్రమించిన నేపాల్**

హైదరాబాద్ పెన్ పవర్: టీ20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ జట్టు అద్భుత ప్రదర్శనతో సూపర్ 8 దశకు అర్హత సాధించింది. ఆదివారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో నేపాల్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బౌలింగ్‌లో, ఆ తర్వాత బ్యాటింగ్‌లో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన కరీబియన్ జట్టు, ఈ టోర్నీలో నేపాల్ ప్రస్థానానికి ముగింపు పలికింది.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న వెస్టిండీస్‌కు కెప్టెన్ నిర్ణయం సరైనదని బౌలర్లు నిరూపించారు. జాసన్ హోల్డర్ (4/27) అద్భుత బౌలింగ్‌తో నేపాల్ బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, దీపేంద్ర సింగ్ ఐరీ (47 బంతుల్లో 58) ఒంటరి పోరాటం చేసి హాఫ్ సెంచరీ సాధించాడు. చివర్లో సోంపాల్ కమీ (15 బంతుల్లో 26) వేగంగా ఆడటంతో నేపాల్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేయగలిగింది.అనంతరం 134 పరుగుల సులభ లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌కు ఓపెనర్ బ్రాండన్ కింగ్ (22) మంచి ఆరంభాన్ని ఇచ్చాడు. అతను ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన షిమ్రాన్ హెట్‌మెయర్ (32 బంతుల్లో 46 నాటౌట్), మరో ఓపెనర్, కెప్టెన్ షాయ్ హోప్ (44 బంతుల్లో 61 నాటౌట్)తో కలిసి విధ్వంసం సృష్టించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు అజేయంగా 91 పరుగులు జోడించడంతో విండీస్ కేవలం 15.2 ఓవర్లలోనే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విండీస్ కు ఇది వరుసగా మూడో విజయం కాగా, ఈ గెలుపుతో సూపర్ 8లో అడుగుపెట్టింది. మరోవైపు, ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఓటములతో నేపాల్ టోర్నీ నుంచి అధికారికంగా నిష్క్రమించింది.

టీ20 వరల్డ్ కప్: నమీబియాపై విజయంతో లీగ్ దశ ముగించిన అమెరికా

- **టీ20 ప్రపంచకప్‌లో నమీబియాపై 31 పరుగులతో అమెరికా విజయం**
- **తొలుత బ్యాటింగ్ చేసిన అమెరికా 20 ఓవర్లలో 199 పరుగులు**
- **అర్ధ శతకాలతో రాణించిన సంజయ్ కృష్ణమూర్తి (68లి), మోనాంక్ పటేల్ (52)**
- **ఛేదనలో 168 పరుగులకే పరిమితమైన నమీబియా**
- **నమీబియా తరపున లౌరెన్ స్టీన్‌క్యాంప్ (58) పోరాటం విఫలం**

హైదరాబాద్ పెన్ పవర్: ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భాగంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో అమెరికా 31 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో అమెరికా బ్యాటర్లు సంజయ్ కృష్ణమూర్తి, కెప్టెన్ మోనాంక్ పటేల్ అర్ధ శతకాలతో చెలరేగడంతో తొలుత భారీ స్కోరు నమోదైంది. అనంతరం లక్ష్య ఛేదనలో నమీబియా తడబడింది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అమెరికా, నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ మోనాంక్ పటేల్ (30 బంతుల్లో 52) మెరుపు ఆరంభాన్ని అందించగా, చివర్లో సంజయ్ కృష్ణమూర్తి (33 బంతుల్లో 68 నాటౌట్) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 6 సిక్సర్లు, 4 ఫోర్లు ఉన్నాయి. వీరిద్దరి ధాటికి అమెరికా సునాయాసంగా భారీ స్కోరు చేయగలిగింది. నమీబియా బౌలర్లలో విల్లెమ్ మైబర్గ్, గెరార్డ్ ఎరాస్మస్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా, 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 168 పరుగులకే పరిమితమైంది. ఓపెనర్ లౌరెన్ స్టీన్‌క్యాంప్ (39 బంతుల్లో 58) ఒక్కడే అర్ధ శతకంతో పోరాడాడు. మిగతా బ్యాటర్ల నుంచి ఆశించిన సహకారం లభించలేదు. అమెరికా బౌలర్లలో షాడ్లీ వాన్ షాల్క్‌విక్ రెండు వికెట్లతో రాణించగా, సౌరభ్ నేత్రావల్కర్, అలీ ఖాన్, శుభమ్ రంజానె తలో వికెట్ తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.కాగా, లీగ్ దశను అమెరికా విజయంతో ముగించింది. గ్రూప్-ఏలో ఉన్న అమెరికా మొత్తం 4 మ్యాచ్ లు ఆడి 2 విజయాలతో భారత్, పాక్ తర్వాత మూడో స్థానంలో ఉంది.

సూపర్ స్టార్‌ని వెనక్కి నెట్టిన ఐకాన్ స్టార్!

జక్కన్న అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన -బాహుబలి- సిరీస్ తరువాత స్టార్స్ చేసే ప్రతి సినిమా లార్జెన్ దెన్ లైఫ్ మూవీగానే చేయాలని చూస్తున్నారు. అలాంటి కథలనే ఎంచుకుంటున్నారు. బడ్జెట్ విషయంలోనూ ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ప్రతీదీ భారీ స్థాయిలోనే ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. దీంతో సినిమా బడ్జెట్‌లు పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. బడ్జెట్‌ని బట్టి స్టార్ల పారితోషికాలు కూడా చుక్కలని తాకుతుండటం తెలిసిందే. ఒకప్పుడు భారీ స్థాయిలో రికార్డు స్థాయి పారితోషికాలు అనేవి బాలీవుడ్ వరకే పరిమితంగా ఉండేవి. కానీ దక్షిణాదిలో పాన్ ఇండియా సినిమాల ట్రెండ్ మొదలయ్యాక అది దక్షిణాదికి కూడా పాకింది. ప్రపంచ సినిమాతో పోలిస్తే ఇండియాలోనే సినిమాల నిర్మాణం ఎక్కువ. సినిమాల హడావిడీ కూడా ఎక్కువే. బాలీవుడ్ టు టాలీవుడ్ వరకు స్టార్స్ కూడా ఎక్కువే. అయితే పాన్ ఇండియా సినిమాల ప్రవాహం పెరిగిన స్టార్స్ భారీ బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో ఇండియాలో అత్యధికపారితోషికాన్ని అందుకుంటున్న టాప్ 3 స్టార్స్ ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ జాబితాలో ఇండియా వైడ్‌గా నిలిచింది ముగ్గురు స్టార్స్. బాలీవుడ్ హీరో షారుక్ ఖాన్. టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్. అత్యధిక పారితోషికాన్ని తీసుకుంటూ షారుక్ ఖాన్ మొదటి స్థానంలో నిలిచాడు. రెండవ స్థానంలో రజనీకాంత్‌ని వెనక్కి నెట్టి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నిలవడం గమనార్హం. మూడవ స్థానంలో సూపర్ స్టార్ రజనీకాంత్ నిలిచారు. పారితోషికం విషయంలో ఫార్మాట్‌ని మార్చిన ఈ స్టార్స్ ఇప్పుడు సినిమా లాభాల్లో వాటాలని పారితోషికాలుగా డిమాండ్ చేస్తుండటం తెలిసిందే. బాలీవుడ్ బాక్సాఫీస్ బాద్‌షాగా పేరు తెచ్చుకున్న షారుక్ ఖాన్ వరుస ఫ్లాపుల తరువాత -పఠాన్-తో మళ్లీ ట్రాక్‌లోకి రావడం తెలిసిందే. ఈ సినిమా లాభాల్లో తన వాటా కింద షారుక్ రూ.350 కోట్లు తీసుకున్నాడు. ఇండియన్ సినిమాల్లో ఓ మీరో ఇంత పెద్ద మొత్తంలో పారితోషికంగా తీసుకోవడం ఇదే ఫస్ట్ టైమ్. ఇంత మొత్తం దక్కించుకోవడంతో షారుక్ ఇండియన్ హీరోల్లో అత్యధిక మొత్తం అందుకుంటున్న హీరోగా మొదటి స్థానంలో నిలిచాడు. ఆ తరువాత స్థానంలో బన్నీ వచ్చి చేరాడు. పుష్ప, పుష్ప 2 సినిమాలతో బ్లాక్‌బస్టర్ హిట్‌లని సొంతం చేసుకున్న బన్నీ రూ.300 కోట్లు డిమాండ్ చేస్తున్నాడు. ఈ జాబితాలో సూపర్‌స్టార్ రజనీకాంత్ మూడవ స్థానంలో నిలుస్తున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్‌లో రజనీ నటించిన మూవీ -జైలర్-. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సొంతం చేసుకుని రజనీ కెరీర్‌లోనే రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. ఈ సినిమా నుంచే రజనీ రూ.200 కోట్లకు మించి ఒక్కో సినిమాకు డిమాండ్‌చేస్తున్నారట. అయితే ప్రస్తుతం చేస్తున్న 174వ ప్రాజెక్ట్‌కు మాత్రం ఆ మొత్తాన్ని పెంచేశారని, రూ.225 కోట్లు ఈ ప్రాజెక్ట్‌కు తీసుకుంటున్నారని తెలిసింది. రానున్న రోజుల్లో ఈ జాబితాలోకి మహేష్ వచ్చి చేరతాడా?.. లేక ఎన్టీఆర్, రామ్ చరణ్‌లు చేరతారా అన్నది వేచి చూడాల్సిందే.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965